RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సపుంటి:17 | సంచిక:71 | ఎడిటర్. బూర్ల. వెంకన్న | శనివారం,జూన్28,2025 | పేజీలు:12 వెల: రూ.5/-

**పట్టాభూమి కాజేశేందుకు సిమెంట్ కర్మాగారం దౌర్జన్యం**

2

వివరాలకు
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919586239

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!

### మహిళా సంఘాలు,రైతులకు గుడ్‌న్యూస్



**తెలంగాణ పత్రిక బ్యూరో**

తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుంది.తాజాగాప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు మేలు జరిగేలా,మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ఫ్) ఆధ్వర్యంలో మినీ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఒక్కో గోదాము నిర్మాణానికి రూ. 15లక్షలు కేటాయించింది. ఈ గోదాములను నిర్మించి మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది.రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర రానప్పుడు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ధాన్యం నిల్వ చేసుకునేలా మినీ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.మినీ గోదాముల నిర్మాణానికి ఇప్పటికే స్థలాలు గుర్తించిన మండలాల్లో నిర్మాణ పనులు చేపట్టనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 184 మినీ గోదాములను నిర్మిస్తుండగా,అందులో 100 గోదాముల నిర్వహణ బాధ్యతలను మండల సమాఖ్యలకు,84 గోదాముల బాధ్యతలను ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కొత్తగా నిర్మాణంచేసే మినీ గోదాములను రాష్ట్రంలోని 31 జిల్లాల్లో నిర్మాణంకు

➤ మిగతా 2వ పేజిలో..

# పురుడు పోసుకున్న అరుదైన సర్పం



**తెలంగాణ పత్రిక బ్యూరో**

జడ్చర్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జీవ వైవిధ్య పరిశోధన విద్యా కేంద్రంలో గురువారం రాబ్డోఫీస్ ప్లంబికలర్ అనే అరుదైన విషపు రహిత సర్పం పురుడు పోసుకున్నట్లు బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త డా.సదాశివయ్య తెలిపారు.ఏప్రిల్ 30న మహబూబ్‌నగర్ వీరన్నపేటలోని ఒక ఇంట్లో పాము రాగా స్థానికుడు లోకేష్ చంపకుండా పట్టుకొని తమకు అప్పగించారని,అదేరోజు రాత్రి 9 గుడ్లు పెట్టిందని వివరించారు.ఆ గుడ్లను బయో డైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో పొదగగా 6 పిల్లలు బయటకు వచ్చాయని,సాధారణంగా ఈ పాములు ఆగస్టు,సెప్టెంబర్ నెలలోనే గుడ్లను పొదుగుతాయని, వాతావరణ మార్పులతో జూన్‌లోనే పొదిగిందన్నారు.పాము పిల్లల మెడలపై బాణం ఆకారంలో పసుపురంగు గుర్తులు,కంటి నుంచి నోటి వరకు నలుపు రంగు చారలు ఉన్నాయని వివరించారు. రీసెర్చ్ సెంటర్‌లో ఉన్న అరకొర వసతుల నడుమ ఇప్పటికే పలుమార్లు పాములు పిల్లల్ని పొదగడం అనేక పరిశోధన కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు.పాము పిల్లలను అటవీ ప్రాంతంలో వదిలేయనున్నట్లు చెప్పారు.

# నిన్న జూరాల..నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం..
- మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్27 :** జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి

➤ మిగతా 2వ పేజిలో..

**పౌర హక్కుల పరిరక్షణలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర ఎనలేనిది**

- మోడీ పాలనలో పౌర హక్కులకు ప్రమాదం
- రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకోవాలి
- "పౌర హక్కుల పరిరక్షణ- ఓంకార్ పాత్ర" అనే రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

2

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

### మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క



**ములుగు,జూన్27**

ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ

➤ మిగతా 2వ పేజిలో..

# ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

### ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన

**టెల్‌అవీవ్, జూన్27 :**

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది.

# టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జూన్27 :**

తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది. బాలికలు, బాలుర కంటే 6.03 అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది.

# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

### క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

**హైదరాబాద్, జూన్27 :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

- అనవసర నేతలను విచారిస్తున్న సిట్
- ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
- దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
- మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి



**హైదరాబాద్, జూన్27**

దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

### ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

**హైదరాబాద్,జూన్27 :**

తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

### జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, జూన్27 :** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.

## సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- 3 రోజుల గైర్హాజరైన పిల్లల వివరాలు సేకరించి తల్లిదండ్రులను ఫాలో అప్ చేయాలి
- పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశం ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి
- వారం లో ఒక రోజు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి
- విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణ పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 27 ( తెలంగాణ పత్రిక )**
సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సి.ఆర్.పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి). నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి.ఆర్.పి మూమెంట్ రిజిస్టర్, టూర్ డైరీ మేయింటేన్ చేయాలని అన్నారు. సి.ఆర్.పి లు ఇక నుంచి ప్రతి నెలా అడ్వాన్స్ టూర్ డైరీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కాంప్లెక్స్ పరిధిలో ఏదైనా ఒక పాఠశాలలో ప్రేయర్ టైంలో పాల్గోన్నాలన్నారు.యూ.డి.ఐ.డి లలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం ఉండకుండా ఎప్పటికప్పుడు వివరాలను 24 గంటల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సి.ఆర్.పి లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్.పి లు సంబంధిత ఏ.ఈ లను ఫాలో అప్ చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.
పాఠశాలకు 3 రోజుల కంటే వరుసగా హాజరు కాని విద్యార్థుల జాబితా పాఠశాలల నుంచి తీసుకుంటూ, వారి తల్లి తండ్రులను ఫాలో అప్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమయం చేస్తూ పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో కనీసం 60 శాతం కంటే అధికంగా పేరెంట్స్ హజరయ్యేలా చూడాలని .ప్రభుత్వపాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలన్నారు. వారానికి ఒక రోజు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సి.ఆర్.పి లు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జి.సి.డి.ఓ కవిత, ఎస్.ఓ మల్లేష్, పీ.ఎం. షేక్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో తప్పిపోయిన సదాశివపేట వాసి పట్టించుకోని కులదైవం సభ్యులు

**గొల్లకేరి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గుజ్జర్ శంకర్**

సదాశివపేట,జూన్ 27, (తెలంగాణ పత్రిక )
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ నందు గొల్లకేరి పద్మశాలి సంఘం (కులదైవం ) నుండి 37 మంది కలిసి తేదీ 19 -06- 2025 నాడు రైల్లో కాశీ యాత్రకు బయలుదేరినారు. వీరిలో చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి వెంకటాపురం నాగేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ ముఖ్యులుగా మహిళలతో కలిసి వెళ్ళినారు. అయితే ఇందులో ఒకరైన గొంగ సిద్ధిరాములు 24- 6- 2025 నాడు అయోధ్యలో తప్పి పోయినారు. కులదైవంలో ముఖ్యులుగా చెప్పుకునే పై వారందరూ తప్పిపోయిన వ్యక్తి గురించి పెద్దగా శ్రమ పడకుండా తన యాత్రను కొనసాగించారు. మరో వ్యక్తి గడపాల నరసింహులు కాశీలో నడుస్తూ ప్రమాదవశాత్తు కింద పడిపోగా అతని తలకు బలమైన గాయమైంది. ఆయనను కాశీలో ఒక ఆసుపత్రిలో చేర్చి మిగతా వారందరూ తన యాత్రను కొనసాగిస్తూ అయోధ్యకు వెళ్ళిపోయినారు. గాయపడిన కడపల నరసింహులు గారిని ఆయన అల్లుండ్లు సదాశిపేట నుండి వెళ్లి ఆయనను సురక్షితంగా వెంటబెట్టుకొని వచ్చారు. చివరకు బృందం మొత్తం తేదీ 25 6 2025 నాడు సదాశిపేటకు చేరుకున్నారు.

అందరూ కలిసికట్టుగా ఒక బృందముగా వెళ్లి ఇలా తప్పిపోయిన దొంగ సిద్ధిరాములు గారిని వదిలి రావడం ఎంత వరకు సమంజసం? ఇది బాధ్యతారహితం కాదా? కనీసం బృందంలో యాక్టివ్ గా ఉండే ఇద్దరు వ్యక్తులు అక్కడ ఉండి ఆయన కోసం మరింత గాలించి వెంట తీసుకుని రావాలని ఆలోచన ఎందుకు రాలేదు, ఎక్కడ పద్మశాలి సమాజం అభివృద్ధి కోసం ఎంతో పని చేస్తున్నట్టుగా చిత్రీకరించుకుంటారు కదా? మరి ఇలా బాధ్యతారహితంగా ఎలా ప్రవర్తించారు.

గొల్లకేరి పద్మశాలి దైవం సభ్యులు బాధ్యతను భుజాన వేసుకుని స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారిని సంప్రదించి ఏదో విధంగా యాత్రలో తప్పిపోయిన గొంగ సిద్ధిరాములు కుటుంబానికి 20 లక్షల రూపాయలు మరియు గాయపడిన కడపాల నరసింహులు గారికి రెండు లక్షల ఆర్థిక సాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ గొల్లకేరే ఇన్చార్జ్ గుజ్జర్ శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!

**మొదటిపేజీ తరువాయి..** ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. అత్యధికంగా నల్గొండ,సూర్యాపేట జిల్లాల్లో ఈ మినీ గోదాముల నిర్మాణం జరగనుంది.మిగిలిన ప్రాంతాల్లోనూ స్థల సేకరణపై జిల్లా కలెక్టర్లు కూడా ప్రత్యేక దృష్టిసారించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.త్వరలో గోదాముల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించింది. అయితే,ఒక్కో గోదాములో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం స్టోరేజీ చేయాలో నాబ్ కిసాన్ సంస్థ అంచనాలను రూపొందిస్తుంది.రైతులకు దళారుల బెడద నుంచి విముక్తి కల్పించడంతోపాటు,మద్దతు ధరతో ధాన్యం విక్రయించుకునేలా మినీ గోదాములను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడంతో పాటు ధరలు పెరిగినప్పుడు అమ్ముకోవచ్చు.ఈ గోదాముల నిర్మాణం,నిర్వహణను సెర్ప్ పర్యవేక్షించనుంది.దీనిపై మహిళా సంఘాలకు,సమాఖ్యలకు శిక్షణ అందించనున్నారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**మొదటిపేజీ తరువాయి..** ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## నిన్న జూరాల..నేడు మంజీర

**మొదటిపేజీ తరువాయి..** సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆఫ్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

**మొదటిపేజీ తరువాయి..** ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు.

### పట్టాభూమి కాజేశేందుకు సిమెంట్ కర్మాగారం దౌర్జన్యం

- సహకారమందిస్తున్న రెండు గ్రామాల నాయకులు
- శక్తివంచన లేకుండా పోరాడుతున్న పేద రైతు కుటుంభం
- ఆత్మహతే శరణ్య మంటున్న :భాధిత పేద రైతు కుటుంబం



**మఠంపల్లి, జూన్ 27(తెలంగాణ పత్రిక)** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన యరబోలు పద్మ కు అదేగ్రామ శివారులో సర్వే నెంబర్ 614/80 లో ఎకరం తొమ్మిది గుంటల భూమికి పట్టాకలిగి ఉన్నారు. ఇట్టి భూమి కి 2005లో పట్టా ఐనది. కాగా ఈయొక్క భూమి ని అక్రమంగా ఆక్రమించు కోనెందుకు మహా సిమెంట్ వారు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ రైతును అనేక విధాలుగా ఇబ్బందులకు గురించేస్తుండడంతో సహనం కోల్పోయిన భాధితులు మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పటికి న్యాయం జరగపోడంతో శు క్రవారం తమ భూమి చుట్టూ కంధకం ఏర్పాటు చేసుకోవడం తో పరిశ్రమ యాజమాన్యం వారు రైతును హెచ్చరించినట్లు భాదిత మహిళా రైతు తమ గోడును స్థానిక విలేకరులకు వివరించారు. కాగా మఠంపల్లి, చౌటపల్లి కి కొందరు రాజకీయ నాయకులు సైతం పరిశ్రమ వారికే వత్తాసు పలుకుతున్నట్లు బాధిత రైతు ఆరోపించారు.

## పౌర హక్కుల పరిరక్షణలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర ఎనలేనిది

- మోదీ పాలనలో పౌర హక్కులకు ప్రమాదం
- రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకోవాలి
- "పౌర హక్కుల పరిరక్షణ- ఓంకార్ పాత్ర" అనే రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు




**నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక**
పౌర హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం కామ్రేడ్ ఓంకార్ చేసిన ఉద్యమాలు త్యాగాలు ఎనలేనివని ఆయన స్ఫూర్తితో ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని పౌర హక్కులను రక్షించుకునేందుకు ప్రతి పౌరుడు పూనుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల న్యూ డెమొక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి న్యూ డెమొక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి కేడల ప్రసాద్ ఫుడ్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు బానోతు సంగులాల్ లు పిలుపునిచ్చారు.

ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల పరిరక్షణకై కామ్రేడ్ ఓంకార్ గారి పాత్రను వివరిస్తూ అధ్యక్షత వహించిన పెద్దారపు రమేష్ నోట్ ప్రవేశపెట్టారు.

అనంతరం సమావేశానికి హాజరైన వక్తులు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆనాడు కామ్రేడ్ ఓంకార్ గారు పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ గారని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమని ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు నలిగంటి చంద్రమౌళి ప్రజాసంఘాల నాయకులు ఓదెల రాజన్న అనిత ఎండి ఇస్మాయిల్ ఐతం నాగేష్ మైదం సంజీవ్ ఎండి సలీం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పన్నపూరి నరసయ్య నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక వాంకిడి



**జూన్ 27(తెలంగాణ పత్రిక):-** వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ, అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం జేత్వాన్ బుద్ధ విహార్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శిగా ఉప్రే విజయ్ లు ఎన్నికగాక, సమాజ అధ్యక్షులుగా శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎన్నికైన అందరి చేత ప్రమాణస్వీకారం చేయించారు. జులై 10 నుండి ప్రారంభమయ్యే వర్ష వాస్ కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు పిలుపునిచ్చారు.జూలై 10న వాంకిడి మండల కేంద్రంలో బుద్ధునితో ప్రయాణం అనే తెలుగు నాటికను వర్ష వాస్ కార్యక్రమం ప్రారంభ రోజు ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్,గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే , సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం ఉప అధ్యక్షులు దుర్గం సునీల్ ,శ్యామ్ రావు దొండుజి దుర్గే , నాయకులు ప్రతాప్, అరుణ్, రోషన్ శివాజీ ,దుర్గం ప్రశాంత్,సమాజ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, సిద్ధార్థ యువజన సంఘ నాయకులు, మహేష్ ,దీపక్, మారుతి,జైపాల్,బౌద్ధ ఉపాస కులు పాండుజి జాడే, దుర్గం పెంటు, గోపినాథ్, హంసరాజు , రమాబాయి మహిళా మండలి సభ్యు లు ,తదితరులు పాల్గొన్నారు.



అధ్యక్షులు దుర్గం దుర్గాజి.



విజయ్ ఉప్రే ప్రధాన కార్యదర్శి

# గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఇంటి వద్ద నుండి ప్రత్యక్ష సేవలు నేరుగా అందించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,

**వరంగల్ జిల్లా జూన్ 26 తెలంగాణ పత్రిక** గీసుగొండ మండలం నంద నాయక్ తండా గ్రామంలోని రైతు వేదికలో గీసుగొండ మండలం నందనాయక్ తండా రైతు వేదికలో పీఎం డి.ఏ.జే.జి.యూ.ఏ ( దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్)పై గిరిజనులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఇంటి వద్ద నుండి ప్రత్యక్ష సేవలు నేరుగా అందించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించుటకు జూన్ 15 నుండి 30 వరకు గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 15 నుండి జూన్ 30వ తేదీ వరకు క్యాంప్ ఏర్పాటు చేసారని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు



లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని అన్నారు. అనంతరం డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శను వారు తిలకించారు.డ్రగ్స్ వాడకాన్ని యువత తీసుకోవడం ప్రమాదకరం అని,ఇది భవిష్యత్తును నాశనం చేస్తుంది అన్నారు. మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు, నేరాలకు దారి తీస్తాయి అని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతకు మార్గనిర్దేశం చేయాలి," అని అన్నారు. స్కూళ్లు, కళాశాలల్లో డ్రగ్స్ వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే విధంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజలు కృషి చేయాలన్నారు.వరంగల్ ఆధ్వర్యంలో కంది మినీ కిట్స్ ఎల్ ఆర్ జి 52 రకము ఒక్కొక్కటి నాలుగు కిలోల చొప్పున ఎంపిక చేసిన రైతులకు జాతీయ ఆహార భద్రత న్యూట్రిషన్ మిషన్






స్కీం క్రింద వారు సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి సౌజన్య, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఎల్ డి ఎం హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్ము, ధైర్యం ఉంటే అవినీతిని నిరూపించండి

**బి.ఆర్.ఎస్ పార్టీని సవాల్ చేసిన కాంగ్రెస్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి**

**సిరిసిల్ల టౌన్ జూన్ 27 తెలంగాణ పత్రిక** నిండా అవినీతి ఆరోపణల్లో మునిగిన బీఆర్ఎస్ లోని నాయకులందరూ విచారణ ఎదుర్కొంటు, కాంగ్రెస్ ప్రభుత్వం పై సీఎం రేవంత్ రెడ్డి పై అవినీతి ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కణమేని చక్రధర్ రెడ్డి సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాష్ తో కలిసి తీవ్రస్థాయిలో ఖండించారు. సిరిసిల్లలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో చక్రధర్ రెడ్డి, ప్రకాష్ లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంజన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కిషన్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అన్నల్దాస్ భాను, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎడ్ల తిరుపతి, అంజిరెడ్డి, ఆకుల పరుశురాం, విట్టల్ రెడ్డి, శ్రీనివాస్, సూర్య, ప్రసాద్ లతో కలిసి మాట్లాడారు. అభివృద్ధిని సంక్షేమాన్ని జోడు ఎడ్ల బండిలా తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి




ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ విమర్శించడాన్ని ఆక్షేపించారు. చేయాల్సిన అవినీతి నంతా చేసి ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్న ఆ పార్టీ నాయకులు ఆ అనుభవంతో ఎదుటివారు అలాంటి వారేనని ఊహించుకుంటూ ఆరోపణలకు దిగడాన్ని తీవ్రంగా ఖండించారు. స్కామ్ల నేత జీవన్ రెడ్డితో కాంగ్రెస్ పై స్కామ్ లు అంటూ ఆరోపణలు చేయించడం ద్వారా ఆ పార్టీ పరువు పోయిందని ఎద్దేవా చేశారు. అవినీతి ఆరోపణలు చేయడం కాదు వాటిపై విచారణ చేయమని డిమాండ్ చేయండి, దమ్ము, ధైర్యం ఉంటే సాక్షాలు బయట పెట్టండి అని సవాల్ విసిరారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి, నిజాయితీని, ప్రజా బలాన్ని నమ్ముకొని పటిష్టవంతమైన పరిపాలన అందజేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీలోని బడా బడా నాయకులు ఈ. డి, సిబిఐ తదితర విచారణలు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. దొంగలాగా తప్పించుకుంటూ కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉంటూ పేద ప్రజల 200 ఎకరాలను అన్యాక్రాంతం చేసుకున్న జీవన్ రెడ్డి, తమ పార్టీపై ఆరోపణలు చేయడం సహించరానిది అన్నారు. భారత దేశంలోనే బిఆర్ఎస్ చేసినంత అవినీతి మరెవరు చేయలేదన్నారు. నాట్లు పడే సమయానికి రైతు భరోసా వేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేదని విమర్శించారు. ఫోన్ టాపింగ్ లాంటి దరిద్రపు పనులు చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ అన్నారు. తమ పార్టీ నేత కేకే మహేందర్ రెడ్డి ఫోన్ టాప్ చేసి ఉండకపోతే తను గెలిచేవాడు అన్నారు. ప్రజలు వీటన్నింటినీ గుర్తించే బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలసిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతులు.



**సంగారెడ్డి జూన్ 27 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసం లో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు గురు వారం రాత్రి కలిశారు. ఆగస్టు ఏడవ తేదీన జగ్గారెడ్డి కుమార్తె జయ రెడ్డి నిశ్చితార్థ పత్రికను సీఎం దంపతులకు అందజేశారు. ఆయన వెంట భార్య టి జి ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి, మరియు కుమార్తె జయ రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జూలై 5 న కురవి లో జరిగే సిపిఐ జిల్లా బహిరంగ సభ జయప్రదం చేయాలి

**Cpi రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు రాక**

**బి విజయసారథి సిపిఐ జిల్లా కార్యదర్శి**

**దోర్నకల్ జూన్ 27(తెలంగాణ పత్రిక)** సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా జులై 5న కొరివిలో మహా ప్రదర్శన బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు హాజరవుతున్నందున ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి పిలుపునిచ్చారు కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలోమండల ముఖ్య నాయకుల సమావేశం తురక రమేష్ అధ్యక్షతన జరగగా బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించి, విజయ సారధి మాట్లాడుతూ మహబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేసి ,వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక ఎన్నికలలో ఎక్కువ స్థానాలలో ప్రాతినిధ్యం ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఈ మహాసభలు పార్టీ బలోపేతానికి ఎంతో తోడ్పడతాయని అన్నారు మొదటి రోజు జరిగే మహా ప్రదర్శన బహిరంగ సభకు ఎక్కువ సంఖ్యలో ప్రజలను తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారాన్ని చేపట్టాలని కోరారు ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి,



మండల కార్యదర్శి కరణం రాజన్న ,నెల్లూరు నాగేశ్వర రావు, బుర్ర సమ్మయ్య, దొంతు రామ్మూర్తి ,బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బసవ కొమరయ్య బొల్లు వెంకన్న బొల్లం ఉప్పలయ్య, గజ్జి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో సొంత నిధులతో ఆరు వార్డులో పైపులైను

**వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జూన్ 27**

ఆత్మకూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బీసీ కాలనీలో మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు తన సొంత నిధులతో 26, 700 రూపాయలు ఖర్చు చేసి తాగునీటి పైపు లైన్ ను వేయించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా గడ్డమీది శ్రీనివాసులు మాట్లాడుతూ గొల్ల బండలన్న ఇంటి నుండి మున్సిపల్ మైన్ ఇంటి వరకు పైపులైను వేయించినట్లు మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు



# ఉల్గేరా కు రోడ్డు వేసేది ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

**దత్తు పటేల్**

**తెలంగాణ పత్రిక :జూన్ 27** రాయికోడ్ మండల పరిధిలోని హులగేరా గ్రామానికి రోడ్డు మార్గం సరిగా లేనందున రాక పోకలకు చాలా ఇబ్బంది అవుతుందని ప్రజలు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో దవఖానకు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి మా గ్రామం కు రోడ్డును బాగు చేయాలని తెలంగాణ పత్రిక ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.



# సారెగూడెం బంగారు మైసమ్మ 6వ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్/ జూన్ /27 (తెలంగాణ పత్రిక ప్రతినిధి లక్ష్మణ్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు

అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

**ఘనంగా రైతు భరోసా**

**హర్షం వ్యక్తం చేసిన**

**రాయికోడ్ యువ నాయకులు నాగభూషణం**

**రాయికోడ్, జూన్ 27(తెలంగాణ పత్రిక)** గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ.9 కోట్ల నగదు బదిలీ చేయడం హర్ష వ్యక్తం చేసిన రైతులు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా రాయికోడ్ యువ నాయకులు నాగభూషణం మాట్లాడుతూ.. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. సీఎం రేవంత్, రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహ రైతు భరోసా నిధులు అందించినందుకు గాను మండలం లోని రైతన్న లతో పాటుగా రైతు భరోసా సంబరాలను మం డల కేంద్రం లో టపాకులు కాల్చి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నలా పార్టీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్, ఇలా అన్నదాత లకు కావాల్సిన పథకాలను అమలు చేస్తున్నా ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు



# సకాలమాత స్థాపకుడు బసవేశ్వరుని అడుగుజడలో అందరూ నడవాలి.

**మేట్ల కుంట. సంగమేష్**



**తెలంగాణ పత్రిక జూన్ 27**
రాయికోడ్ మండల్ వీర శైవ లింగయ్యత్ యూత్ అధ్యక్షులు తెలంగాణ పత్రిక:జూన్. 27 ప్రజ లందరూ బసవన్న అడుగు జడలో నడవాలి. అందరూ కలిసి మెలిసి పనిచేయాలని మంచి మార్గంలొ నడవాలి అని తెలపడం జరిగింది.

# బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ)లో బహుజనుల చేరికలు

**బహుజనుల చైతన్యానికి నిదర్శనం**



**చర్ల జూన్ 27(తెలంగాణ పత్రిక)**
చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో చర్ల మండల ఉపాధ్యక్షులు గోగికార్ రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో చర్ల గ్రామస్తులు ఎస్ కే జహురుద్దీన్ బాషా, చింతా శ్రీనివాస్ రావులు పార్టీలో చేరారు. ఉపాధ్యక్షులు రామ్ లక్ష్మణ్ వీరిద్దరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీ ఎస్ పీ పార్టీని, పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చిన వీరికి ధన్యవాదాలు తెలియజేశారు. నిరంతరం వీరి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని, వీరు బీఎస్పీలో చేరడం బహుజన చైతన్యానికి నిదర్శనమని, ఈ చేరిక బీఎస్పి బలోపేతానికి తోడ్పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజలకు అధికారం తీసుకురావాలని బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న బహుజన ఉద్యమాకి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్ పీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, బీఎస్పీ చర్ల మండలం ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి

**ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేస్తాం**



**తెలంగాణ పత్రిక కల్వకుర్తి ,**
అచ్చంపేట నియోజకవర్గం చారగొండ మండలం లోని వివిధ గ్రామాలకు బి టీ రోడ్డు కొరకై శంకుస్థాపన కార్యక్రమంలో... పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చారకొండ మండలంలోని చాంద్రాయణపల్లి వద్ద చారకొండ నుండి చాంద్రాయణపల్లి వరకు 4.50 కోట్లతో నిర్మించే BT రోడ్డు శంకుస్థాపన ,మరియు తుర్కలపల్లి వద్ద గోకారం నుండి తుర్కలపల్లి మద్యలో 4.60 కోట్లతో నిర్మించే బ్రిడ్జి శంకుస్థాపనలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది. అచ్చంపేట నియోజకవర్గంలో కల్వకుర్తి నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు మరియు మండల కేంద్రం నుండి తాలూకా కేంద్రానికి బీటీ రోడ్డు వేయడం జరుగుతుంది..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం అధికారులు పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, చారకొండ మండల నాయకులు మరియు కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.


# నేడు వెలిశాలకు జాజుల రాక



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,**

**జూన్, 27 (తెలంగాణ పత్రిక) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో నేడు నిర్వహించే గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ సంస్మరణ సభకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. ఈనెల 18న తెల్లవారు జామున జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏవోబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ తో పాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందగా..నేడు వెలిశాల గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి గాజర్ల రవి సంస్మరణ సభకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ లు ఈ సంస్మరణ సభకు విచ్చేస్తున్నందున జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు, బీసీ బాంధవ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

# మందమర్రి పట్టణ 15వ వార్డు సీనియర్ నాయకుని మరణం పట్ల బీఆర్ఎస్ సంతాపం



**మందమర్రి టౌన్ జూన్ 27 (తెలంగాణ పత్రిక)**
మందమరి పట్టణ బీఆర్ఎస్ పార్టీ 15వ వార్డు పార్టీ సీనియర్ నాయకులు కొంద రాములు, అనారోగ్య కారణంగా మరణించడంతో నేడు శ్రీపతినగర్ లోని వారి నివాసం నందు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జే రవీందర్, మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, కొంగల తిరుపతి రెడ్డి, మద్ది శంకర్, బర్ల సదానందం, బట్టు రాజ్ కుమార్, భూపెల్లి కనకయ్య, రామసాని శేఖర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషపూరిత పోస్టులకు అవకాశం లేదు

**మందమర్రి ఎస్సై రాజశేఖర్ హెచ్చరిక**

**మందమర్రి టౌన్ జూన్ 27 (తెలంగాణ పత్రిక)**
మందమర్రి: సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యానాలు, పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని మందమర్రి ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు. ప్రజల మధ్య కుల మత, ప్రాంతీయ ద్వేషాలు రగిలించే లా ఉండే పోస్టులు,వీడియోలు, ఫోటోలు, దుష్ప్రచారాలు షేర్ చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఎస్సై మాట్లాడుతూ ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, గ్రూపులు వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధంగా పెట్టే పోస్టులపై కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా తెలియని వీడియోలు,




ఫోటోలు ఎటువంటి ధృవీకరణ లేకుండా షేర్ చేసినా, ఫార్వర్డ్ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి పోస్టుల కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వాట్సాప్ గ్రూపుల్లో ఇటువంటి కంటెంట్ ఫార్వర్డ్ అయితే గ్రూప్ అడ్మిన్లపై కూడా బాధ్యత ఉండబోతుందని తెలియజేశారు. ఇకపై సోషల్ మీడియా లో ఎవరైనా పోస్టులు ఫార్వర్డ్ చేయాలని అనుకుంటే, దాని నెవ్వేరు పెట్టారో కంటెంట్ ఏమిటో పూర్తిగా తెలుసుకున్న తర్వాత మాత్రమే చేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు మంచికే ఉపయోగించాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వాడితే, చట్టం గట్టిగా స్పందిస్తుంది,అని ఎస్సై రాజశేఖర్ తేల్చి చెప్పారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్**

**పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక):**
ప్రజా పాలనలో కూడా అక్రమ అరెస్టులు తప్పడం లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం రోజు తొర్రూరు మండలంలో తెల్లవారుజామునే పోలీసులు అక్రమ అరెస్టు చేసి సిఐటియు నాయకులను నిర్బంధించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు హైదరాబాదులో కమిషనరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు గ్రామపంచాయతీ వర్కర్స్ ను హైదరాబాదుకు తరలి వెళ్లకుండా తెల్లవారుజామునే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా పాలనలో కూడా ముందస్తు అరెస్టు తప్పట్లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు ఉదృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పర్మిషన్ లేదని, సిఐటియు మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేసిన తొర్రూర్ పోలీసులు... అరెస్టు అయిన వారిలో సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు తండా లింగమూర్తి, ధర్మారపు శ్రీనివాస్ లను అరెస్టు చేయడం జరిగింది.



# బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి

**-వేముల మహేందర్ గౌడ్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, జూన్, 27( తెలంగాణ పత్రిక):**
బీసీల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ..ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ..రాష్ట్రస్థాయిలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ..ముందుకెళ్తున్నటువంటి బీసీల ముద్దుబిడ్డ..బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాచాల యుగంధర్ గౌడ్ పై దాడి చేసిన దుండగులను 24 గంటల్లో అరెస్టు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దొంగ చాటుగా రాచాల యుగంధర్ గౌడ్ పై దాడి చేసిన దుండగులకు దమ్ము ధైర్యం ఉంటే ముందుకు వచ్చి ఎదుర్కోవాలే తప్ప పిరికిపందల్లా వచ్చి దాడి చేస్తే భయపడే వ్యక్తి రాచాల యుగంధర్ గౌడ్ కాదన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడే వ్యక్తి రాచాల యుగేందర్ గౌడ్ అని అన్నారు.

# నాపై చూపుతున్న అందరి అభిమానాన్ని నిలబెట్టుకుంటా అనంత కిషన్ తో పాజి.



**సంగారెడ్డి జూన్ 27 (తెలంగాణ పత్రిక)**

**న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.**
తనపై చూపుతున్న అభిమానాన్ని నిలబెట్టుకుంటానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్ తెలిపారు. సంగారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక హోటల్లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైశ్యులు అందరు కలిసి తూపాజీ అనంత కిషన్ కు ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తనకు పార్లమెంట్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తారని పేర్కొన్నారు. నాకు అప్పగించినటువంటి పదవిని ప్రధాన కార్యదర్శిగా నా వంతు కృషి చేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఇన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు నాకు ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, కార్యదర్శి నామ భాస్కర్, కోశాధికారి భాస్కర్, వర్కింగ్ అధ్యక్షుడు పూర్ణచందర్ పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గోమాత మృతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 27 (తెలంగాణ పత్రిక):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెట్టుపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై గోమాత మృతి చెందింది. గ్రామానికి చెందిన తులాల కుమారస్వామికి పాలిచ్చే గోవు మృతి చెందడంతో ఆయన బోరున విలపించారు. గ్రామస్తులు మరియు బాధితుని కథనం ప్రకారం తులాల కుమారస్వామికి చెందిన ఆవు తన పొలంలో మెత మేస్తుండగా గురువారం సాయంత్రం వీచిన ఈదురు గాలుల దుమారానికి వ్యవసాయ బావుల మోటార్లకు వచ్చే విద్యుత్ వైర్లు తెగి కింద పడడంతో మేత మేస్తూ అటువైపుగా వెళ్లిన ఆవు కింద పడిన విద్యుత్ వైర్లకు తాకడంతో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన రైతులు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా నిలిపివేసి..సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని రైతుకు తగిన న్యాయం చేస్తానని హామీని ఇచ్చినట్లు తెలిపారు. కాగా రైతుకు సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం కూడా స్పందించి నష్ట పరిహారం ఇప్పించి ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# విదేశీ యాత్ర ముగించుకుని స్వదేశానికి వచ్చిన జే రవీందర్



**మందమర్రి టౌన్ జూన్ 27 తెలంగాణ పత్రిక**
విదేశీ యాత్ర విజయవంతంగా ముగించుకొని స్వదేశాగమననికి వచ్చిన బి ఆర్ ఎస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు జె.రవీందర్ - సంపూర్ణ,కు స్వాగతం పలికి వారి స్వగృహంలో సన్మానించిన టీబీజీకేఎస్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య, మందమర్రి పట్టణ , చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జి రాజా రమేశ్, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు, టీబీజీకేఎస్, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, తిరుపతి రెడ్డి, పంజాలా ఈశ్వర్,దొమ్మటి సత్యం, బట్టు రాజ్ కుమార్,సామాంతుల స్వామి, సుమంత్, శాండీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధియే తెదేపా లక్ష్యం....

**మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నాయక్.**



**మరిపెడ, జూన్27(తెలంగాణ పత్రిక)**
మండలంలోని తుమ్మల తండా గ్రామంలో తెదేపా గ్రామ శాఖ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బానోతు నాగేశ్వరావు నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధియె తెదేపా లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం గ్రామ శాఖ కమిటీని నిర్ణయించి, సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా సొదా సౌత్ పాండు నాయక్, ప్రధాన కార్యదర్శిగా సొదాసో తు హనుమా నాయక్ ని ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జరపల బాబు నాయక్, భూక్య రవి నాయక్, వశ్య నాయక్, కాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు సంఘీభావం తెలుపుదాం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి

వేములవాడ, జూన్,27, తెలంగాణ పత్రిక.



ఉద్యమకళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 30- 6-2025 సోమవారం రోజున ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5: గంటల వరకు జరుగుటకు(టి యు ఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు 33 జిల్లాలోని కళాఉద్యమకారుల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మహిళా కళాకారుణీలు,అధ్యక్షురాల్లు కన్వీనర్లు కమిటీ సభ్యులు అందరూ కలిసి మీ యొక్క జిల్లాలలోని మరియు నియోజకవర్గంలోని మండల కేంద్రంలోని గ్రామస్థాయిలోని ఉద్యమకారుల శాంతియుత దీక్షల శిబిరాల వద్దకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలియజేస్తూ ఉద్యమ కళాకారులందరూ సంఘీభావం ప్రకటించాలని కోరుతున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాఅధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య వీర్నపల్లి మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్ చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మిరాజం ఉపాధ్యక్షులు పుల్కం లచ్చయ్య భూత అంజయ్య చిదుర నాగరాజు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర యూత్ అధ్యక్షులు గా బాలు నాయక్

మఠంపల్లి, జూన్ 27(తెలంగాణ పత్రిక)



సేవాలాల్ సేన రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ గా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కు లాలి తండా కు చెందిన బాలు నాయక్ నియామకం జరిగింది. హైదరాబాద్ సేవాలాల్ సేన మహాసభను నిర్వహించుకున్న సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా గతంలో సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన యూత్ అధ్యక్షునిగా పనిచేసి గిరిజన సమస్యల పట్ల స్పందించిన తీరును చూసి, గిరిజన జాతికి సంబంధించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన సందర్భంలో గుర్తించిన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన ఇంచార్జ్ మాలోత్ సైదా నాయక్ సారథ్యంలో నూతన కమిటీ నియామకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూక్యా సంజీవ్ నాయక్ నియామక పత్రం అందించడం జరిగింది.ఈ సందర్బంగా బాలు నాయక్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఈ నియమకాన్ని సహకరించిన సేవలాల్ సేన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకు సిపిఐ వినతి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 27



అమరచింత మండల పరిధిలోని కొంకని వాని పల్లి గ్రామంలో అపరిస్కృత సమస్యలను పరిష్కరించాలని సిపిఐ గ్రామ నాయకులు అంజి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సమస్యలపై సీనియర్ అసిస్టెంట్ దేవన్న తో మాట్లాడారు. గ్రామంలోని డ్రైనేజీల సమస్యలను పరిష్కరించాలని, అలాగే గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలని ఇండ్లపై వేలాడుతున్న ప్రమాదకరమైన విద్యుత్ తీగలను తొలగించాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎంపీడీవో చెన్నమ్మ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ దేవన్నకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి కుతుబ్ వెంకటేష్ రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు బిఆర్ఎస్. పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు.**

వర్ధన్నపేట, జూన్ 27 (తెలంగాణ పత్రిక)



పర్వతగిరి మండల కేంద్రంలో ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శుక్రవారం పత్రిక ప్రకటనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వేదిక నాని గార్డెన్స్ ( ఉర్సు గుట్ట దగ్గర )సమయం ఉదయం 10గంటలకు జరుగును.పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాలలోని బి. ఆర్. ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజి సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, రైతు సంఘ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ సైనికులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందింగా విజ్ఞప్తి చేసారు.

# ధూప దీప అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు)**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 27



ధూప దీప నైవేద్య సమావేశం రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించారు ఇట్టి సమావేశానికి జిల్లా గౌరవ అధ్యక్షులు మారగంటి కొండమాచార్యులు, జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, ప్రధాన కార్యదర్శి పరంకుశం రమేష్ , కోశాధికారి వెంకటరమణాచార్యులు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు మాధవాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్న దూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, గత మూడు నాలుగు నెలల నుండి ధూప దీప అర్చకులకు వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడు తున్నారని వెంటనే దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండ సురేఖ అమ్మ తెలంగాణ ధూప దీప నైవేద్యకుల వేతనాలు విడుదల చేయాలని అభ్యర్థించారు. రానున్న రోజుల్లో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ధూప దీప నైవేద్యాలు కలిసికట్టుగా ఉండి వారి వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాల చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్, గుంగళ్ల రవికుమార్, ప్రచార్య కార్యదర్శిలు చర్లపల్లి సీతారామ శర్మ ,కన్వీనర్ నవీన్, పారుగంటి ఆంజనేయ శర్మ , పం చరత్నాల మురళి, చందుర్తి ,రుద్రంగి , కోనారావుపేట్, ఇల్లంతకుంట,



గంభీరావుపేట్, ముస్తాబాద్ సిరిసిల్ల, వేములవాడ, వీర్నపల్లి , ఎల్లారెడ్డిపేట ధూప దీప అర్చక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుంది

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయమంటే అరెస్టు చేస్తారా**

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**

సదాశివపేట, జూన్ 27,( తెలంగాణ పత్రిక )



ఈరోజు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటే ముందస్తుగా ఇంటి వద్దకు పోలీసులు వచ్చి గ్రామపంచాయతీ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అని పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కార్మికుల గురించి అడిగితే పోలీసులను పెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తామంటే చలో హైదరాబాద్ వెళ్తామంటే ఇంటిదగ్గర ఉదయం ఆరు గంటలకు వచ్చి అరెస్టు చేశారు అరెస్టు చేసిన గ్రామపంచాయతీ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్టులతో పోరాటాలను ఉద్యమాలను ఆపలేరు అని అన్నారు తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అయినా ప్రభుత్వాన్ని హెచ్చరించారు . అరెస్టు అయిన వారిలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ యూనియన్ నాయకులు సంజీవ్ శేఖర్ రాములు నగేష్ మైపాల్ యాదమ్మ అశోక్ నర్సింలు తదితరులు ఉన్నారు

# మాచారెడ్డి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి ,జూన్ 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని మైసమ్మచేరవు తండాకు చెందిన మాలోత్ సంతోష్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షునిగా పుల్సింగ్,భూక్యా రాజు,ప్రధాన కార్యదర్శిగా జబ్బర్ నాయక్,జాయింట్ సెక్రెటరీ తిరుపతి, రవినాయక్,రాములు,కోశాధికారిగా మాన్ సింగ్,గౌరవ అధ్యక్షులుగా రవినాయక్ ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల కోసం మండలంలోని 20తండాలకు చేందిన పెద్ద మనుషులు,కారో బార్లు హాజరై కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గానికి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు.ఆయనతోపాటు ఎలక్షన్ ఆఫీసర్ మోతిసింగ్ నాయక్,పెంటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బంజారా సోదరులందరికీ ఓకే తాటిపై తేవాలని బంజారా సేవా సంఘం ఎంతగానో కృషి చేస్తుందని,బంజారాల హక్కులకై నిరంతర పోరాటం చేస్తున్నదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా తండా వాసుల ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకున్నందుకు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన కార్యవర్గం బంజారాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఏఐబిఎస్ మండల అధ్యక్షులు రాంచందర్,మోతిరం నాయక్,సదర్ నాయక్,లస్కర్ నాయక్, మోతిరం,రమేష్,సత్తిపండు,తారచంద్,ప్రకాష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం లో సిపిఐ( ఎం) శిక్షణ తరగతులు

**-జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**

తెలంగాణ పత్రిక,జూన్ 27 ఖమ్మం స్టాపర్/ వైరా






వైరా మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ(ఎం) వైరా మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించి “పార్టీ రాజకీయ తీర్మానం” పాఠ్యాంశం బోధించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ దాడులకు ఇరాన్ బయపడి లొంగకుండా ఎదురుతిరిగి ఉదృతంగా దాడులు చేయడంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు జరగడంతో గన్నవరం గన్నవరంలోసామ్రాజ్యవాదులు కాల్పుల విరమణ ఒప్పందం చేసుకున్నారని అన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు భారత దేశం భవిష్యత్తుకు పెను ప్రమాదంగా మారాయని, మతం ముసుగులో అదికారంలోకి వచ్చిన బిజెపి దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతుందని, మతోన్మాదం పెంచుతూ రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందిందని, రుణమాఫీ, రైతు భరోసా అందరికి అందలేదని, ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12,000, మహిళలకు 2,500, పెన్షన్లు 4 వేలు ఇవ్వాలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న కాలంలో విస్తృతంగా పోరాటాలు చేయాలని అన్నారు. 18 నెలలుగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపకపోవడం వలన నిధులు లేక గ్రామ పంచాయతీలు దివాళా తీసాయని, పారిశుధ్యం పనులకు డబ్బులు లేక గ్రామాలు విలవిల ఆడుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం “మతం-మతోన్మాదం” పాఠ్యాంశం జిల్లా అకడమిక్ సేల్ సభ్యులు బోడపట్ల రవీందర్ బోధించారు.బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తుందన్నారు. మతోన్మాదం రెచ్చగొడుతూ మనుషులను ఉన్మాదులుగా మార్చుతుందని, ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులను దేశ ద్రోహులుగా, శత్రువులుగా సృష్టిస్తున్నారని అన్నారు. మతోన్మాదం, ప్రజల సమస్యలపై విస్తృతంగా రాజీలేని పోరాటాలు చేయాలని అన్నారు. రాజకీయ శిక్షణా తరగతులకు పార్టీ వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. తరగతులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యానారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మండల నాయకులు శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, కిలారు శ్రీనివాసరావు, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, బాణాల , షేక్ బిలాల్, షేక్ జినిమియా, నల్లమోతు రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రమాకాంత్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 27

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైగా ఎన్ రమాకాంత్ బాధ్యతలు చేపట్టారు గతంలో ఎల్లారెడ్డిపేట లో విధులు నిర్వహించి బదిలీపై గంభీరావుపేట ఎస్సైగా నేడు బాధ్యతలు తీసుకున్నారు బాధ్యతలు తీసుకున్న ఎస్సై కి ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రత విషయంలో అందరూ సహకరించాలని శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు



# కామ్రేడ్ గాజర్ల రవి మృతి సమాజానికి తీరని లోటు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు**



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,జూన్, 27 (తెలంగాణ పత్రిక):**

కామ్రేడ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతి సమాజానికి, వెలిశాల గ్రామానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. ఈనెల 18న జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యులు, ఏఓబి కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ తో పాటు మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందిన సంఘటన తెలిసిందే. కాగా వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి గత 35 సంవత్సరాల క్రితం ఉద్యమంలో చేరి..పీడిత ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాటం చేసిన అమరుడు గాజర్ల రవి అని పోలినేని లింగారావు అన్నారు. శుక్రవారం ఆయన గాజర్ల రవి స్వగ్రామమైన వెలిశాలకు చేరుకొని గాజర్ల రవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట వెంగల రమేష్, పెరుమాండ్ల మహేందర్, కుమార్ గౌడ్, తిరుపతిరెడ్డి, రామస్వామి తదితరులున్నారు.

# నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం,

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 27,**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు



పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఎస్సైగా కోలా సోమేశ్వరి బాధ్యతలు చేపట్టిన

**తెలంగాణ పత్రిక జూన్ 27**



కొండాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు నిర్వహించి బదిలీపై కొండాపూర్ ఎస్సైగా కోలా సోమేశ్వరి బాధ్యతలు తీసుకున్న ఎస్సై కి కానిస్టేబుళ్లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రత విషయంలో అందరూ సహకరించాలని శాంతి భద్రతలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు

# కల్తీ కల్లును అరికట్టాలి గీత వృత్తిని పరిరక్షించాలి

**జిల్లా ఎక్సైజ్ సూపర్ డెంట్ మల్లారెడ్డి వెల్లడి.**

**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 27.**

కోటగిరి మండల కేంద్రంలోని గీత పరిశ్రమ సహకార సంఘం 2020 సంవత్సరంలో హరిత హారంలో భాగంగా ఈత చెట్లను పెంపకం చేపట్టారు. ఈత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోటగిరి రాంపూర్ ఈత చెట్ల పెంపకంను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరంలో గీత వృత్తిని పరిరక్షణ చేయుటకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈత చెట్లను నాటారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున గీత వన మహోత్సవం కార్యక్రమం భాగంగా ఈత చెట్లను పరిశీలిస్తున్నామన్నారు. రా ంపూర్ రోడ్డు పక్కన కోటి వరాల పథకం కింద ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం తరపున గీత కార్మికులకు అందించిందన్నారు.ఆ భూమిలో సుమారు 5000 ఈత చెట్లను నాటడం జరిగింది అని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఐదు సెషన్ లు ఉన్నాయన్నారు నిజామాబాద్ బోధన్ ఆర్మూర్ మోర్తాడ్ భీమ్గల్ మండలంలోని ఈత చెట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ మల్లారెడ్డి తెలిపారు.



జిల్లాలో దాదాపు 8 నుంచి తొమ్మిది లక్షల ఈత ఖర్జూర చెట్లను నాటడం జరిగుతుదన్నారు. డి ఆర్ డి ఏ నర్సరీలో 82 వేల ఈత చెట్లు నాటుటకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా విట్టల్ గౌడ్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో గీత కార్మికులకు ప్రభుత్వాలు ప్రోత్సహించినచో స్వచ్ఛమైన ఈత కల్లును ప్రజల కోసం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం వారు గీత కార్మికులకు చేయూత అందించినచో గీత కార్మికుల కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ



కార్యక్రమంలో బోధన్ ఎక్సైజ్ సిఐ భాస్కర్ రావు ఎస్సై జమీల్ డి టి ఎఫ్ ఎస్ ఐ విలాస్ కుమార్ ఎక్సైజ్ సిబ్బంది సుదర్శన్ శ్రీనివాస్ చంద్రశేఖర్ శ్రీ విద్యా సుమలత మహేష్,కోటగిరి టిసీఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ ఉపాధ్యక్షులు ఆర్ అరుణ్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గీత పని వాళ్ళ సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్ నాయకులు శ్రీధర్ గౌడ్ గంగా ప్రసాద్ గౌడ్ గీత కార్మికుల శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ సుదర్శన్ గౌడ్ సాయిబాబాగౌడు కృష్ణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఎరువులు అక్రమంగా విక్రయిస్తున్నారని బీజేపీ పార్టీ నాయకుల మరియు రైతుల ఆందోళన

**వాంకిడి జూన్ 27 ( తెలంగాణ పత్రిక):-**



**వాంకిడి మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు ధర్నా చేస్తున్నా బీజేపీ పార్టీ నాయకులు మరియు రైతులు.**

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడ ఎరువులను ప్రభుత్వం సరఫరా చేస్తున్నామని ప్రకటన చేస్తున్నా ఇక్కడ మాత్రం రైతులకు ఎరువులు లభ్యం కాకపోవడం తో రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.ఈ క్రమంలో మండలం లో అక్రమం గా ఎరువులను ప్రైవేట్ వ్యాపారస్తులకు సరఫరా చేస్తున్నారని , గతం లో వ్యవసాయ అధికారి రైతులకు ఎకరానికి రెండు ఎరువుల బస్తాల చొప్పున రాసి ఇవ్వగా,ఇప్పుడు ఎకరాకు 1 బస్తా మాత్రమే రాసి ఇస్తున్నారని, మరియు ఆకా ఫార్మార్ సెంటర్ ,సహకార సంఘం సంస్థలో ఒక ఎరువు బస్తా 268 రూపాయిలు ధర ఉండగా ,కాని దానికి విరుద్ధము గా ప్రైవేట్ వ్యాపారస్తులు మాత్రం ఒక ఎరువు బస్తా ను మార్కెట్ లో 360 రూపాయలతో అధిక ధరకు విక్రయిస్తున్నారని , ఇంత జరిగిన వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు అసహనం వ్యక్తం చేశారు.మండలం లో రైతుల డిమాండ్ కు అనుగుణంగా ఎరువులను సరఫరా చేసి సకాలం లో రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని ,ఎరువులను అధిక ధరలకు అమ్మే ప్రైవేట్ వ్యాపారస్తులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని మండల బీజేపీ, నాయకులు మరియు రైతులు వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు.

# ఆసుపత్రికి వచ్చిన మంచి పేరు నిలబెట్టుకోవాలి

**ఆసుపత్రి పని తీరు మరింత ఇంప్రూవ్ కావాలి**

**సాధారణ ప్రసవాల వైద్యులు ప్రోత్సహించాలి**

**ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి**

**జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 27 ( తెలంగాణ పత్రిక )**

ప్రజలలో పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి మంచి పేరు వచ్చిందని, దానిని నిలబెట్టుకునెలా మన పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి ప్రజా ప్రతినిధులు, ప్రజలలో మంచి పేరు వచ్చిందని, ఆసుపత్రిలో బాగా చూస్తున్నారు, మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలలో నమ్మకం కల్గుతుందని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేలా మనం పని చేయాలని కలెక్టర్ తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రిలో సి-సెక్షన్ ఆపరేషన్ లు అధికంగా జరుగుతున్నాయని, మొదటి కాన్పు కేసులు ఆరోగ్యం సహకరిస్తే సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రులలో లో ప్రసవాల సంఖ్య కూడా తగ్గుతుందని, మన దగ్గరే అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గైనిక్ ఓపి రెగ్యులర్ గా ఎంత వస్తుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. టిఫ్ఫా స్కానింగ్ సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, అవసరమైన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ లో డబ్బులు ఖర్చు చేయకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో గైనిక్ శాఖ కు యంత్రాంగం తరపున సంపూర్ణ మద్దతు అందిస్తామని అన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, ఒత్తిడులకు తలవంచి అనవసరపు ఆపరేషన్ చేయవద్దని, గర్భిణి స్త్రీల మొదటి నుంచి సాధారణం ప్రసవాల వైపు ప్రోత్సహించాలని, అవసరమైన వ్యాయామాలను చేయించాలన్నారు.ఆర్థోపెడిక్ విభాగం లో జరిగే శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నామని, మంచి అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. కంటి శస్త్ర చికిత్స ప్రత్యేక విభాగం కూడా ఆసుపత్రిలో ఉందని, ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. కంటి వైద్య విభాగంలో అవసరమైన వారికి అద్దాలను సైతం అందించాలని అన్నారు. చిన్న పిల్లల వైద్య విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి చర్చించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. డయాగ్నొస్టిక్ హబ్ వద్ద శాంపిల్ తీసుకున్న తర్వాత 45 నిమిషాల నుంచి గంట లోపు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే వైద్య బృందం పిల్లల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఆసుపత్రిలో ఏదైనా విభాగంలో వైద్యుల అవసరం ఉంటే, ప్రభుత్వం నుంచి సాంక్షన్ లేకపోయినప్పటికీ నియమించాలని కలెక్టరేట్ నుంచి వేతనం చెల్లిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా కూడా నిర్లక్ష్యం ఉండకూడదని, జవాబుదారీతనంతో మనం పని చేయాలని, ఔట్ పేషెంట్ సమయంలో వైద్యులు తప్పని సరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఔట్ పేషెంట్ సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో వెయిటింగ్ ఏరియా లో అవసరమైన కూర్చీలు, ఇతర వసతులు కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో 24 గంటల పాటు పేషెంట్ కేర్ సరిగ్గా ఉండేలా చూడాలని, మనం ఉన్నా లేకపోయినా ఆసుపత్రి పని తీరు మారకుండా జరిగే మంచి మార్పులను వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రిలో ప్రజల నుంచి సలహాలు, సూచనలు అందించేందుకు ఒక బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్ 48 గంటల్లో క్లియర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన వంగ వినీల్ రెడ్డి..



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 27**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా వంగ వినీల్ రెడ్డి శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు గతంలో ఇదే మండలంలోని గోరంటాల గ్రామంలో పనిచేసి బదిలీపై గంభీరావుపేటకు వచ్చారు నూతనంగా బాధ్యతలు తీసుకున్న కార్యదర్శికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వినీల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు సహకరించాలని స్థానికంగా ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సమిష్టి కృషితో మన గ్రామాన్ని మెరుగుపరచుకుందామని తెలుపుతూ గ్రామ అభివృద్ధిలో అందరూ తనకు సహకరించాలని కోరారు

# భూ భారతితో.... తిప్పలు తప్పేదెప్పుడో..

**- రిజిస్ట్రేషన్ కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు.**

**దుబ్బాక, జూన్27 (తెలంగాణ పత్రిక):**

నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలో రైతులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి దాపురించింది. అధికారులతో సంప్రదించినా ఫలితం లేకుండా సర్వర్ రాక పని మాత్రం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో గత వారం రోజులుగా భూభారతి పోర్టల్ ద్వారా ఏర్పడిన అంతరాయం ఏర్పడిందని... సర్వర్ పనిచేయకపోవడంతో రైతులు కార్యాలయం చుట్టూ తిరిగి, తిరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల రైతులకు సంబంధించి అనేక రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పెండిగ్ లో ఉన్నాయని సమాచారం. సంబందిత ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసే పార్టీలో చేరుతున్నాం

**సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 27 :- సోనాల మండల కేంద్రంలో రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ బీజేపీ పార్టీకి చెందిన చింతల్ బోరి మాజీ సర్పంచ్ రాం దాస్ అదే గ్రామానికి చెందిన, జాద వ్ మారుతి , డోక్లే మారుతి, బుర్కే సంతోష్ , జ్ఞానేశ్వర్ ముండే, పాండురంగ్ తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా చింతల్ బోరి మాజీ సర్పంచ్ నాయకులు మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ని చూసి, రైతు భరోసా, అదేవిధంగా, రుణమాఫీ , ఇందిరమ్మ ఇల్లు , రాజీవ్ యువ వికాసం , రేషన్ కార్డులు, సన్న బియ్యం , ఇలా ఎన్నో పథకాలు ప్రజలను లిచేరుతున్నాయని ఈ అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పార్టీ ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సోనాల పట్టణ అధ్యక్షులు, చెట్లపల్లి అనిల్,సీనియర్ నాయకులు గాజుల పోతన్న, పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, రామయ్ రాము , కసిరే పోతన్న , శ్రీధర్ ముం డే, హరి సింగ్ సత్యనారాయణ, అంకుష్ , చెట్ల పెల్లి సుదీర్ , మహేందర్, తదిత రులు పాల్గొన్నారు

# పెదప్రజలకు వరం ఇందిరమ్మ ఇండ్లు

**ఖానాపూర్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు**

**టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ-జూన్ 27 :- ఉట్నూర్ మండలం దంతానపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజా చేసి టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి పేద ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారు మరియు ఖానా పూర్ ఎమ్మెల్యే శ్రీ వెడ్మ బొజ్జు పటే ల్ ప్రతీ ఒక్కోరికి ఇందిరమ్మ ఇం డ్లు వచ్చేలా కృషి చేస్తున్నారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ కార్యదర్శి జాదవ్ అరవింద్ కారోబారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వలేదని ఆత్మహత్నం పాల్పడిన మహిళ



తెలంగాణ పత్రిక, జులై 27 ఖమ్మం

స్టాపర్/ వైరా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లు లో గ్రామ ఇందిరమ్మ కమిటీ అవకతవకలు జరుగు తున్నాయి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు మాత్రమే ఇల్లు ఇస్తామని చెప్ప డం దౌర్భాగ్యం. శుక్రవారం గండగలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల 30 మంది లబ్ధిదారుల పేర్లను కమిటీ ఇవ్వగా గ్రామ ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసి లిస్టు అధికారులకు పంపారు. 30 మంది లబ్ధిదారులు కాను 20 మంది లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్ళను అధికారులు కేటాయించారు. దీంతో నిరుపేదలకు ఇల్లు మంజూరు కాలేదు. గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటున్న ఉషారాణికి ఇల్లు మంజూరు కాలేదు. ఈ విషయమై గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కర్నాటి హనుమంతరావు తన్నాను కలిసి మాట్లాడిన ఉషారాణి ఆ సమయంలో ఆ నాయకుడు తనను ఏం పీక్కుంటావో పీక్కో నీకు దిక్కున చోట చెప్పుకో అని దూషించాడని అందుకే తాను ఆత్మహత్యకు ప్రయత్నించానని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఉదయం ఉషారాణి తన ఇంట్లో నిద్ర మాత్రలు బిపి తదితర మాత్రలు అన్నిటిని కలిపి వేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది . వెంటనే గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన వైరాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా ఏది ఏమైనాప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాలని వైరా మున్సిపల్ కమిషనర్ను ఎదుట ధర్నా చేశారు

# పుష్యమి నక్షత్రం స్వామివారి కల్యాణం సర్వజనులకు సౌఖ్యం,



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 27 శేర్లింగంపల్లి బిహెచ్ఎల్ లోనీ ఎంఐజి కాల నీలో రామాలయం టెంపుల్ ఆవరణంలో ఈ రోజు రాముల వారి కళ్యాణం జరిపించబడింది, ఈరోజు పుష్యమి నక్షత్రం ఉండడం చేత స్వామి వారి కళ్యాణం జరిపించామని ఆలయ కమిటీ వారు తెలియపరిచారు, ప్రతినెల పుష్యమి నక్ష త్రములో స్వామి వారి కళ్యాణం జరిపిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు, స్వామి వారి కళ్యాణం తో పాటు అన్న సమారాధన ( అన్న దానం)కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమి టీ వారు తెలిపినారు, ఈ కార్యక్రమానికి భక్తు లు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి యొక్క కళ్యాణము తిలకించి, అన్న సమా రాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించి వెళ్లారని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో అధునా తనమైన అంగులతో విశాలవంతమైన వాతావరణంలో 30 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మా ణానికి స్థల సేకరణ నేడు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు..నర్సంపేట నియోజకవర్గానికి రూ..200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసింది, ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ప్రాధానంగా నిలిచింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయని, మన నియోజకవర్గ పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం పొందారన్నారు, ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మన నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు, ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మం జూరు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట నియో జకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు, ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యా ర్థులకు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొంద గలగడం విశేషమని, ఇది మన నియోజకవర్గ భవిష్యత్ తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పేర్కొ న్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొ న్నారు..



# మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కార్పోరేట్ హాస్పిటల్ సమానంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో మౌలిక వసతుల కల్పన పూర్తి.**

**ల్యాబ్ వద్ద శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలి**

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 27 ( తెలంగాణ పత్రిక ) కార్పోరేట్ హాస్పిటల్ కు కు సమానంగా ఎం.సి.హెచ్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న స్త్రీల వైద్యం ఓపి, ల్యాబ్, క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ,ఆసుపత్రి ల్యాబ్ వద్ద రద్దీ అధికంగా ఉన్నందున, దీనిని తగ్గించేందుకు శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి అవసరమైన 3 సీటర్(పేషెంట్లు కూర్చునే కుర్చీలు), కర్టెన్స్ , ఇతర సామాగ్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని, ఆసుపత్రి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుం దన్నారు.ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, అవసరం ఉన్న చోట ఏసీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లోపల ఇండోర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని జెండా చౌరస్తా వద్ద గల (ఎం.ఆర్సి) మండల రిసోర్స్ సెంటర్& ఎంఈఓ కార్యాలయం ను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్య క్రమం లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










# యాదవుల ఆత్మగౌరవ సభ" ను జయప్రదం చేద్దాం

- ఆబోతు రాజు యాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు , గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు

**యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి**

**యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలి**

**రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలి**

**యాదవ కార్పొరేషన్ కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలి**

**స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయాలి**

నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక దేశంలో, రాష్ట్రంలో ఎంతో గొప్ప చరిత్ర, సంస్కృతి కలి గివున్న యాదవులకు మంత్రివర్గంలో చోటు కల్పిం చకపోవడం అత్యంత దుర్మార్గమని బీసీ పవర్ రాష్ట్ర అధ్య క్షుడు, గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం రోజున దుగ్గొండి మం డల కేంద్రంలో యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్ ను యా దవ దుగ్గొండి మండల బాధ్యులు నియోజకవర్గ నాయకులు తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం నాయకుల తో కలిసి ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన పేరుతో అధికా రంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల పాలన, కుటుంబ పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. కామ రెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు ముఖ్యంగా యాద వులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపిం చారు. స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పిం చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో యాదవులకు మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, కార్పొరేషన్ చైర్మన్లుగా అనేక అవకాశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవులతోపాటు గతంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గం తోపాటు ఎంబీసీలకు కూడా మంత్రివర్గంలో చోటు కల్పిం చాలని ఆబోతు రాజు యాదవ్ డిమాండ్ చేశారు. మరో వైపు ఈనెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర జరగబోయే యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు, సంఘాలకు అతీతంగా జయప్రదం చేయాలని యాదవ సంఘం దుగ్గొండి మండల బాధ్యులు, బిసి పవర్ మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో 53% ఓట్లేసి అండగా నిలబడిన యాదవులకు కాంగ్రెస్ పార్టీ సరియైన ప్రాతినిధ్యం కల్పిం చకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచన చేసి యాదవులకు మంత్రి పదవితో పాటు నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవు ల్లోనూ సముచిత ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు.



గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు నమ్మి ఓట్లేసిన యాదవులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిం దని నర్సంపేట మండల యాదవ సంఘం కన్వీనర్, బీసీ పవర్ మండల అధ్యక్షులు బూసరాజు యాదవ్ ఆరోపిం చారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి లబ్ధిదా రుల ఖాతాల్లో రెండు లక్షల రూపాయలు వేయాలని ఆయ న డిమాండ్ చేశారు. రాజకీయంగా తమకు రావలసిన వాటా ఇవ్వకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యాదవులు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా యాదవుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఖరిని మార్చుకోవాలని మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు యాదవుల డిమాండ్స్ పై స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని కలిసి తమ ఆందోళనను వ్యక్తం చేస్తామని అన్నారు. ఈనెల 30న హైదరాబాది ఇందిరాపార్క్ ధర్నా చౌక్ దగ్గర తలపెట్టిన యాదవుల ఆత్మగౌరవ సభను పార్టీలు సంఘా లకు అతీతంగా దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచిక రాజు గౌడ్, బీసీ పవర్ నియోజకవర్గ నాయకులు చేరాల గోవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాల యజమానులపై చర్యలు తీసుకోవాలి.

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 27 ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేయాలి డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. ఈరోజు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వానిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఆవరణంలోనే బుక్స్ నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ డ్రెస్లను మార్కెట్ ధర కంటే అధిక రేట్లకు విద్యార్థులకు బలవంతంగా అంటగడుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి ప్రభుత్వ అనుమతి లేకుండా జిల్లాలో అనేకమైన పాఠశాల నడుస్తున్న ఎందుకు వాటిపైన విద్యార్థి కార్లు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రశ్నించాడు వెంటనే ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యా సంవత్సరం గుర్తించి వాటి యొక్క అనుమతులు రద్దు చేయాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి శివ తదితరులు పాల్గొన్నారు



## కార్మిక శాఖ మంత్రిని కలిసిన టి బి ఎన్ ఆర్ కె ఎస్ నాయకులు



ధర్మసాగర్ జూన్ 27 (తెలంగాణ పత్రిక):శుక్రవారం టిబిఎన్ఆర్ కేస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దారి పెల్లి చంద్ర పిలుపుమేరకు నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామినీ తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలసి కార్మికుల సమస్య మీద మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది. లేబర్ అసిస్టెంట్ కమిషనర్ గంగాధర్ ను కూడా కలవడం జరిగింది.త్వరలో మంత్రితో పెద్ద ఎత్తున సిద్దిపేటలో సభ ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు దరిపెల్లి చంద్రం తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసడెంట్ చెలిమెల రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య రాష్ట్ర కార్యదర్శి తోట్ల పరిశరాములు సిద్దిపేట జిల్లా అద్యక్షులు దుబ్బల శ్రీశైలం జనగామ జిల్లా అద్యక్షులు తుది అంజయ్య జిల్లా నాయకులు నారబోయిన రాజు బాబుజోజీసర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్,జూన్27(తెలంగాణ పత్రిక)పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.సప్తగిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణానికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.కిసాన్ నగర్ లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల మరియు ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగుతోందని రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి,దిండిగాల మహేష్,తుమ్మల రమేష్ రెడ్డి,గౌతమ్ రావు,రామయ్య, కేశవరెడ్డి,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ కొత్తగూడెంగా కీర్తి గడించాలి



**- కరీష రత్నకుమారి ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ నాయకురాలు**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 27 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డయనమీక్ హీరోస్ యం,యల్,ఎ కూనంనేని సాంబశివరావు , కలక్టర్ జితేష్ పాటిల్ , యస్ పి రోహిత్ మనకు దొరకడం చాలా అదృష్టం వీరి ప్రసంగ యువతకు చాలా అవసరం , యెందుకంటే నేటి యువత మత్తుకు బానిస అయి జీవితాలు ఆగమ్ చేసుకుంటున్నారు,మన జిల్లాకు యిలాటి అధికారులు వుండటం వల్ల చాలా వరకు గంజాయి నివారణ, అరాచకాలు, అవినీతి దోపిడీలు,చాలా వరకు తగ్గాయి,పేద వారికి న్యాయం జరుగుతుంది, ప్రజల సమస్యల తో వచ్చిన వారికి పెండింగ్ లో పెట్టకుండా ప్రజల సమస్యలు తీర్చడమ్ ద్వారా ప్రజలు ఇబ్బంది లేకుండా వుంటున్నారు,పూర్తి గా డ్రగ్స్ ని నివారించి ఆదర్శ కొత్తగూడెం గా వుండాలని సిపిఐ, యన్ యఫ్ ఐ డబ్ల్యూ, నుండి కోరుకుంటున్నాము,ఈ కార్యక్రమంలో కరిష రత్నకుమారి, బులక్ష్మి,నిర్మల,దార్ల లక్ష్మి, బాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి షమీమ్,శాంతి, లావణ్య, రమదేవి,కేసర్, బుజ్జమ్మ,సునీత,రమ,లత,వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ రైతులను ప్రోత్సహిస్తే కేంద్రానికి రూ. లక్ష కోట్ల ఆదా

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





నంగునూరు, జూన్ 27 (తెలంగాణ పత్రిక) ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహిస్తే రూ.లక్ష కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని నిలిపే శక్తి తెలంగాణ రైతులకు ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ లతో కలిసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆగస్టు మొదటి వారంలో ఫ్యాక్టరీ ప్రారంభం అయ్యేవిధంగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రిఫైనరీ టెండర్లను పిలిచి ఆయిల్ క్రషింగ్ తో పాటు రిఫైనరీ పనులు కూడా ఒకేసారి ప్రారంభం కావాలని ఆయిల్ ఫెడ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పై దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల రైతులకు నష్టం కలుగుతోందని చెప్పారు. కేంద్రం రూ.లక్ష కోట్లను పామాయిల్ దిగుమతికి వెచ్చిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మనసుపెట్టి ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహిస్తే రూ. లక్ష కోట్ల విదేశీ మారక ద్రవ్యం మిగిల్చే శక్తి తెలంగాణ రైతులకు ఉందని చెప్పారు. ఆయిల్ ఫామ్ పంటలు ఉత్తర భారత దేశంలో సాగులో లేవని చెప్పారు. దక్షిణ భారతదేశంలో ఈ పంటలు సాగవుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ పంట సాగు అధికంగా ఉందని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే సాగులో ఉన్నందున ఈ పంటపై వివక్ష చూపడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అన్నారు. ఆయిల్ ఫామ్ దిగుమతులపై ఇప్పటికే ఉన్న 26 శాతం దిగుమతి సుంకాన్ని 16 శాతానికి తగ్గించారని వాపోయారు. దీనివల్ల ఆయిల్ ఫామ్ రైతులు టన్నుకు రూ.రెండు వేలు నష్టపోయారని చెప్పారు. ఆయిల్ ఫామ్ దిగుమతులపై గతంలో 40 దిగుమతి సుంకం ఉండేది అన్నారు. ఆయిల్ ఫామ్ రిఫైనరీ లపై సుంకం విధించకుండా కేవలం, ముడి సరుకు, క్రూడాయిల్ పై మాత్రమే సుంకం విధించడం వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. దీనివల్ల కార్పొరేట్ సంస్థలకు లాభాలు వస్తాయన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలను బాగు చేయడం కోసం మాత్రమే గతంలో ఉన్న 40 శాతం ఉన్న సుంకాన్ని 26 శాతానికి, తిరిగి 16 శాతానికి తగ్గించడం సరైనది కాదన్నారు. ఆయిల్ ఫామ్ దిగుమతులపై గతంలో ఉన్న 40 శాతం దిగుమతి సుంకాన్ని విధించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే ప్రధానమంత్రిని, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే దక్షిణ భారతదేశంలోని ఆయిల్ పంటను పండించే రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, ముఖ్యమంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రులకు ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివరిస్తామన్నారు. ఆయిల్ ఫామ్ పంటను పండించే రైతులకు టన్నుకు రూ.25 వేల ఎంజీపీ (మినిమం గ్యారంటీ ప్రైస్- కనీస హామీ ధర) ఉండాలని తమ విధానమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సామర్థ్యంతో గంటకు 120 టన్నుల క్రషింగ్ చేసే సామర్థ్యంతో నర్మెటలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నట్లు తెలిపారు. తాను మంత్రి అయిన వెంటనే జనవరి నెలలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడే ఆయిల్ ఫామ్ క్రషింగ్ తో పాటు, రిఫైనరీ ప్యాకింగ్ సౌకర్యాలు ఉంటాయన్నారు. సిద్దిపేట ప్రాంతం తెలంగాణకు గుండెకాయ లాంటిదన్నారు. తెలంగాణ ప్రాంతానికి మధ్యలో ఉండే సిద్దిపేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఇప్పటివరకు అశ్వరావుపేట లోనున్న ఫ్యాక్టరీకి ఆయిల్ పంటను తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు. దీనివల్ల రవాణాచార్జీల భారం రైతులపై పడుతోందని చెప్పారు. ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమయ్యే ఈ ఫ్యాక్టరీ కి రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా రవాణా చేసుకోవచ్చు అని చెప్పారు. ఇప్పటికే తెలంగాణలోని అన్ని జిల్లాలలో 10 నుంచి 15 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగై పంట ఉత్పత్తి ప్రారంభం అయ్యిందన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ కు ఉన్న విశ్వసనీయత దేశంలో మరే సంస్థకు లేదన్నారు. అత్యధిక ఆయిల్ రికవరీ ఆయిల్ ఫెడ్ ద్వారా వస్తోందన్నారు. ఆయిల్ ఫెడ్ రికవరీ పైనే ఆధారపడి మిగిలిన కంపెనీలు పనిచేస్తున్నాయన్నారు. తెలంగాణలోని 31 జిల్లాలలో ఆయిల్ పామ్ పంటతో రాష్ట్రం పచ్చగా ఉండాలని తమ ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఏజెన్సీలు, ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మాణంలోనున్న అన్ని ఫ్యాక్టర్లను మూడేళ్లలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థ జలాలు వాగులోకి వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న పూడూరు గ్రామ మత్స్యకారులు

మేడ్చల్ జూన్ 27 (తెలంగాణ పత్రిక):- మేడ్చల్ మున్సిపల్ పరిధిలో మేడ్చల్ నుండి శామీర్ పేట్ కి వెళ్లే వాగులో పూడూరు శివారు వద్ద శుక్రవారం ఉదయం సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాలు వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న పూడూరు గ్రామ మత్స్యకారులు. అనంతరం మున్సిపల్, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారి రాజేందర్ కు సమాచారం అందించారుసమాచారం అందుకున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి విచ్చేసి వాగులోని నీటి శాంపిల్స్ ను సేకరించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలుగా నిర్ధారించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ అక్రమంగా వాగులో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలు వదిలిన వారికి రూ.5వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా పూడూరు గ్రామ మత్స్యకారులు మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు తూతూ మంత్రంగా రూ.5వేలు జరిమానాలు వేసి చేతులు దులుపుకొని వాహనాలను వదిలిపెట్టకుండా పోలీసులకు ఫిర్యాదు




చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదరు వాహనానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై సీవరేజ్ బోర్డు పేరు ఏర్పాటు చేసుకొని సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ జలాల తరలింపు దందా చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై వాటర్ బోర్డ్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. యదేచ్ఛగా వాగులోకి సెప్టిక్ ట్యాంక్, పారిశ్రామిక వ్యర్థ జలాలు,మురుగు నీరు వదలడం వల్ల మత్స్య సంపదకు తీవ్ర ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్, మత్స్యశాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు మేడ్చల్ నుండి శామీర్ పేట్ వెళ్లే వాగులో పారిశ్రామిక, రసాయన, సెప్టిక్ ట్యాంక్, మురుగునీటి వ్యర్థ జలాలు వదలకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు నీరుడి శ్రీరామ్, మర్రిచెట్టు మల్లేష్, నీరుడి శ్రీకాంత్, సాయి, చంద్రయ్య, మున్సిపల్ సిబ్బంది మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బోథ్, జూన్ 27,తెలంగాణ పత్రిక సోనాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు సమావేశమై రానున్న స్థానిక ఎలక్షన్ ల గూర్చి చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ నాయకులతో మాట్లాడుతూ రారున్న ఎలక్షన్ ల గెలుపే లక్ష్యంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతు భరోసా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం 9,000 కోట్లు రైతు భరోసా రైతులకు అందించామని.అదేవిధంగా గత పది ఏళ్లలో ఇల్లు రాకుండా ఎంతోమంది మోసపోయారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వేల సంఖ్యల్లో నేడు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కింద ఆర్థిక సహాయం అందిస్తామని ఈ పథకాలన్నీ గడపగడపకు కాంగ్రెస్ నాయకులు చేరవేర్చాలని



ఆయన కోరారు.అభివృద్ధిని చూసి పార్టీలో చేరాం :- కేంద్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ బీజేపీ పార్టీకి చెందిన చింతల్ బోరి మాజీ సర్పంచ్రాం రామ్దా స్ అదే గ్రామానికి చెందిన, జాదవ్ మారుతి , డోక్లే మారుతి, బుర్కే సంతోష్ , జ్ఞానేశ్వర్ ముండే, పాండురంగ్ తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చింతల్ బోరి మాజీ సర్పంచ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ని చూసి, రైతు భరోసా, అదేవిధంగా,రుణమాఫీ , ఇందిరమ్మ ఇల్లు , రాజీవ్ యువ వికాసం , రేషన్ కార్డులు, సన్న బియ్యం , ఇలా ఎన్నో పథకాలు ప్రజలను చేరుతున్నాయని ఈ అభివృద్ధిని చూసే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని,పార్టీ ఎదుగుదలకు నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాజుల పోతన్న , సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల ,సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , పి ఏ సి ఎస్ డైరెక్టర్ పోశెట్టి, ఏఎంసీ డైరెక్టర్ ఇస్రు పటేల్ ,కసిరె పోతన్న నాయకులు రామయ్ రాము,ముండే శ్రీధర్, హరి సింగ్ , చెట్ల పెల్లి సుదీర్ , తుల అజయ్ , సత్యనారాయణ, అంకుష్ , మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# ఆరుగురు ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి

**- పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 27:పదోన్నతి పొందిన ఎస్.ఐలకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు, ఎస్.ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యస్పి మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని,పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు పదోన్నతి పొందిన ఎస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.



# కరెగట్టు సారెకల్ మంచినీటి సమస్యకి శాశ్వత పరిష్కారం



**- కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం శాసనసభ్యులు**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 27 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ కారె గట్టు సారెకల్ మంచినీటి సమస్యకి శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే కూనంనేనికారగట్టు దగ్గర 90 కే ఎల్ సంపు పంప్ హౌస్ కి 45 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసిన కూనంనేని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల్వంచ మండలంలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్యకి పరిష్కారం చేయడం జరిగింది అని అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించడం నా బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు అధికారులు తక్షణమే పారిశుద్ధ పనులు మెరుగుపరిచి,అంటు వ్యాధులు మలేరియా డెంగు టైఫాయిడ్ లాంటి విష జ్వరాల చౌక క ముందే అధికారులు గ్రామాల్లో బీజింగ్ పౌడర్ దోమల మందు కొట్టించాలని ఆదేశించారు హెల్త్ క్యాంపులు నిర్వహించి అన్ని రకాల పరీక్షలు చేసి ప్రజలును విష జ్వరాల బారిన పడకుండా చూడాలని అధికారులును ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.ఎంపీ.డీ.ఓ విజయ్ భాస్కర్ రెడ్డి మిషిని భగీరథ డి ఈ, సత్య సాయి, రూరల్ ఎస్సై సురేష్, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులుముత్యాల విశ్వనాథం, నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసు మిల్లి సాయిబాబు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, ఏ ఐ టి యు సి నాయకులు దుగ్గిరాల సుధాకర్, నిమ్మల రాంబాబు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు,చెరుకూరి శేఖర్ బాబు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్ ,చి ల్లా కృష్ణ,సంచలపురి శ్రీనివాసరావు,వైయస్ గిరి, కుర్రు రమేష్, రామడుగు రామాచారి, లాల్ పాషా,ఎంద్రాతి రవి, నురా గురుమూర్తి.ముగితే వెంకటముత్యం,కోరేం చంద్రశేఖర్, బానోత్ రవి, వరుసు సారయ్య,షేక్ ఖాసిం, మిత్రపక్షాల నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులు రక్షణ చర్యలు పాటిస్తూ కాలనీలను పరిశుభ్రంగా ఉండే విధంగా పని చేస్తూ సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

**- డి వై జి ఎం .రాజశేఖర్**

కొత్తగూడెం ఆర్ సి జూన్ 27 (తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కార్మికులు రక్షణ చర్యలు పాటిస్తూ కాలనీలను పరిశుభ్రంగా ఉండే విధంగా పనిచేస్తూ సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని డివైజియం సివిల్ రాజశేఖర్ అన్నారు, కొత్తగూడెం కార్పొరేట్ లోని రైటర్ బస్తీలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అందరూ కలిసి ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న డీజిఎం సివిల్ కార్పొరేట్ శ్రీ రాజశేఖర్ కి పదవి విరమణ సన్మాన కార్యక్రమం సింగరేణి సివిల్ జే టి ఓ శ్రీ సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ రాజశేఖర్, మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజు పదవీ విరమణ పొందాల్సిందేనని ఉద్యోగంలో చేరిన నాటి నుండి పదవి విరమణ పొందే వరకు ఈ మధ్యకాలంలో ఎన్నో బాధలను ఇబ్బందులను కష్టాలను సుఖాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించాల్సి వచ్చిందని ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ విధి నిర్వహణ నుండి ఏ ఒక్కరోజు కూడా తప్పుకోలేదని అన్నారు మనకు కేటాయించినటువంటి బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే ఆ ఉద్యోగానికి న్యాయం చేసిన వాళ్ళం అవుతామని అన్నారు విధి నిర్వహణలో ఏ కార్మికుడి మీదనైనా కోపంతో అసహనంతో మాట్లాడి ఉంటే అది ఆ ఉద్యోగ ధర్మం రీత్యా మాట్లాడినట్లుగా కార్మికులు భావించాలని కోరారు ఈనా ఉద్యోగ ప్రయాణంలో నాకు సహకరించిన కార్మికులకు నా తోటి అధికారులకు నాపై



అధికారులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ సందర్భంగా సింగరేణి సివిల్ అధికారి జే టి ఓ శ్రీ సాంబశివరావు, మాట్లాడుతూ డీజీఎం సారు, ఒక సింగరేణి అధికారిగానే కాకుండా కళా రంగంలో కూడా విశేష కృషి చేశాడని అన్నారు సార్ కొత్తగూడెం వచ్చి ఏడు సంవత్సరాలు అవుతుందని ఏడు సంవత్సరాల కాలంలో మాకు మాన అందరికీ విధి నిర్వహణలో తగు సూచనలు సలహాలు ఇస్తూ ముందుండి నడిపించాడని అన్నారు సార్ చేసిన విశేష కృషిని గుర్తించి సింగరేణికాంటాక్ట్ కార్మికులు ఈరోజు రైటర్ బస్తీలో సన్మానించుకోవడం సింగరేణిలో ఒక గొప్ప పరిణామ క్రమం అని అన్నారు,పదవీ విరమణ తర్వాత సార్ తన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ ఏఈ క్రాంతి గారు జూనియర్ అసిస్టెంట్ సూపర్వైజర్ శ్రీ సాయి రెడ్డి, వాటర్ సప్లై ఫిట్టర్ ఖాజా, స్థానిక కాంట్రాక్టర్లు శ్రీ వెంకుల, శ్రీ చందు, కాంట్రాక్టర్ సూపర్వైజర్లు లక్ష్మణ్ పాషా ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం నాయకులు, ఎన్ సంజీవ్ . కార్మికులు కరుణ నాగలక్ష్మి,సంధ్య, కృష్ణ,నరసింహ, రామకృష్ణ,హుస్సేన్,బి పద్మ, శ్రీను, పూర్ణ,రమేష్,దాసు, కొండ, సత్తి, గంగా,శిరీష,సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ ధోతి కట్టించు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి..



నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన లడే విశ్వనాథ్ - వాణి దంపతుల కుమార్తె దేవకి కు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ, కుమారుడు అక్షిత్ కు ధోవతి కట్టించు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి...ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎడ్ల శశిదర్ రెడ్డి ,మోకిడే ప్రభాకర్ ,మండల ప్రధాన కార్యదర్శి ఖాతరబాజి చిరంజీవి , జిల్లా కౌన్సిల్ మెంబర్ చెల్పూరి రాజు ,మండల కార్యదర్శి కడివేండి లింగాచారి ,జిల్లా ఎస్టి మోర్చ నాయకులు బానోత్ రమేష్ ,బుస్సరీ రాజు ,గీసపాక చిరంజీవి ,లక్ష్మీపురం గ్రామ వారియర్స్ యూత్ సభ్యులు చందు,దినేష్ మరియు తదితరులు పాల్గొన్నారు%

# కాకతీయ విద్యా సంస్థల పై విద్యాశాఖ కమిషనర్‌కు పిర్యాదు

**- సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం**

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాకతీయ విద్యాసంస్థలు**

**- అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూన్న కాకతీయ విద్యా సంస్థలు**

**- పేరుకే పెద్ద విద్యాసంస్థ అందులో జరిగేవి అన్ని పెద్ద మోసాలు**


**- కాకతీయ బ్రిలియంట్ పాఠశాల అని పేరు పెట్టీ కృష్ణవేణి పాఠశాలలో అడ్మిషన్లు నమోదు చేస్తున్నారు**

**- కాకతీయ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న విద్యాధికారులు**

**- లాభార్జనే ధ్యేయంగా తమకు నచ్చిన రీతిలో నడుస్తున్న కాకతీయ విద్యా సంస్థలు.**

**- కాకతీయ బ్రిలియంట్ పాఠశాలకు పర్మిషన్ పత్రాలు వచ్చేదాకా పాఠశాల మూసివేయాలి.**

హుజురాబాద్ జూన్ 27 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలో కృష్ణవేణి విద్య సంస్థ పేరు మీద కాకతీయ బ్రిలియంట్ విద్యాసంస్థ నడుస్తుంది అని అనేక సార్లు విద్యాధికారుల దగ్గరకి పోయిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతే కాకుండా ఒక పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చెయ్యాలని చూస్తుంటే మరోపక్క ప్రైవేట్ పాఠశాలకు కొమ్ముకస్తున్న ప్రభుత్వ అధికారులు .ఈ విషయం పై గత 2024-2025 సంవత్సరంకి గాను మొత్తం 698 అడ్మిషన్ల యు డయాస్ ప్రభుత్వ ఆమోదిత వెబ్ సైట్ లో కృష్ణవేణి పాఠశాల పేరు మీద ఉన్నాయి అయిన కూడా మమ్మల్ని అడిగేవారు లేరని ఈ సంవత్సరం అనగా 2025 - 2026 సంవత్సరం కూడా అదే పాఠశాల అనగా కృష్ణవేణి లో అడ్మిషన్లు నమోదు అయి ఉన్నాయి కానీ పాఠశాల బోర్డు లు మరియు పాఠశాల విద్యార్థుల దుస్తులు మరియు వ్యాన్లు మొత్తం కాకతీయ బ్రిలియంట్ పాఠశాల అని ఉన్నాయి ఇంత పెద్ద దోపిడి మరియు ప్రజా ధనాన్ని విద్యార్థుల పేరుతో అమాయకులైన తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారు ఇంత పెద్ద దోపిడి మోసం జరుగుతుంది అని ఆ యొక్క పాఠశాల పై పలు మార్లు ఉన్నత అధికారులు అయిన జిల్లా కలెక్టర్ కు మరియు జిల్లా విద్యాధికారి కి మరియు స్థానిక ఎంఈఓ కు పిర్యాదులు చేసిన ఆ యొక్క పిర్యాదులు చెత్త బుట్టలకే పరిమితం అవుతున్నాయి తప్పా చర్యలు తీసుకునే అవకాశం లేదు ఈ విషయం పై ఈ రోజు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అన్ని పూర్తి సాక్ష్యాధారాలతో పిర్యాదు చెయ్యడం జరిగింది . వెంటనే ఆ యొక్క పాఠశాలపై చట్ట పరమైన




చర్యలు తీసుకొని ఆ యొక్క పాఠశాలను సీజ్ చేసి విద్యార్థులను మోసం చేసిన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం పై మరియు వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చెయ్యాలని కోరుతున్నాను ఈ విషయం పై త్వరలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పూర్తి ఆధారాలతో కేసు పెడతామని తెలియజేస్తున్నాము.

# కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో వైద్య శిబిరం

హుజురాబాద్ జూన్ 27 (తెలంగాణ పత్రిక) వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కేశవపూర్ లోని కస్తూరిభా గాంధి బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల




జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. 3ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి,



హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు సరళ,రమాదేవి ఆశా కార్యకర్త స్వప్న,ఉపాధ్యాయురాళ్లు మరియు విద్యాలయ బాలికలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ టియు నాయకులు



మేడ్చల్ జూన్ 27 (తెలంగాణ పత్రిక):- బిఆర్ టియు యూనియన్ నాయకులు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని శుక్రవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాణి ఇంజన్ వాల్స్ బి ఆర్ టీ యు యూనియన్ మెంబర్ సుదర్శన్ కొడుకు పెళ్లి ఇటీవల జరగడంతో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి సుదర్శన్ తో పాటు కొడుకు, కోడలు తో కలిశారు. కొత్త జంటకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి ఆర్ టీ యు అధ్యక్షులు సంబు ప్రభాకర్, సుదర్శన్, వెంకటేశ్వరరావు, రాగుల శ్రీకాంత్, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి..

**- జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ...**

కోనరావుపేట జూన్ 27 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి గ్రామ గ్రామాన 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 7వ తేదీన ఘనంగా జరుపుకోవాలని జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ పిలుపునిచ్చారు. కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కెనపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై7న ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని ప్రతి గడపగడపకు చేరే విధంగా కార్యకర్తల కృషి చేయాలి అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగానే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, తెల్ల రేషన్ కార్డులు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్, తెలంగాణ అమరుల కడుపుకోత మహాసభతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కాపాడుకోవడం, మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దండు ఐలయ్య,పిట్టల లచ్చయ్య, పసుల పోసయ్య,మాజీ



ఉప సర్పంచులు చక్రాల నర్సయ్య, గుంటి మల్లయ్య,చక్రాల మధు, రాజురీ వెంకటేష్,గ్రామ శాఖ నాయకులు తాండ్రా ప్రతాప్ మాదిగ, మంగళి నర్సయ్య మాదిగ,గాసికంటి రాములు మాదిగ,డప్పుల లచ్చయ్య మాదిగ,మంగళి రమేష్ మాదిగ,పసుల జాన్ మాదిగ,తాండ్ర కొండయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు అరెస్ట్






**- 33 బైక్‌లు స్వాధీనం**
**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్ టౌన్, జూన్27(తెలంగాణ పత్రిక)కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను అరెస్ట్ చేసి, వారి నుండి మొత్తం 33 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం శుక్రవారం తెలిపారు.కరీంనగర్ టూ టౌన్ పరిధిలోని పద్మనగర్‌లో టూ టౌన్ మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శుక్రవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, రెండు మోటార్ సైకిళ్ళపై ట్రిపుల్ రైడింగ్ లో వెళ్తున్న ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, వీరు కరీంనగర్ కమీషనరేట్, సిరిసిల్ల జిల్లా పరిధిలో మొత్తం 12,27,000 రూపాయల విలువగల, 33 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు తేలింది. ఈ దొంగతనాలకు సంబంధించి మొత్తం ఆరు పోలీస్ స్టేషన్లలో 22 కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమీషనర్ వెల్లడించారు.పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల సంఖ్య మరియు స్వాధీనం చేసుకున్న బైక్‌ల వివరాలు, కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 06 కేసులలో 11 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ 08 కేసులలో 09 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ 01 కేసులో 01 బైక్ స్వాధీనం.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ 02 కేసులలో 02 బైక్‌లు స్వాధీనం. కరీంనగర్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ 03 కేసులలో 03 బైక్‌లు స్వాధీనం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పోలీస్ స్టేషన్ 02 కేసులలో 02 బైక్‌లు స్వాధీనం. సరైన వివరాలు లేని 05 బైక్‌లు స్వాధీనం.పట్టుబడిన నిందితుల వివరాలు,పంతుల నవీన్, మహబూబ్‌నగర్ జిల్లా వెంకిచర్ల నివాసి. పెంటి బాలు కరీంనగర్ జిల్లా, గన్నేరువరం, చొక్కారావుపల్లె నివాసి. పెద్ది నాగరాజు, సిరిసిల్ల జిల్లా, చందుర్తి, మల్యాల నివాసి. చిందం సాయి ప్రసాద్, ముత్తారం మంథని మండలం, కేశినపల్లి గ్రామ నివాసి.తోట మధు,కరీంనగర్ జిల్లా, గంగాధర మండలం, లింగంపల్లి గ్రామ నివాసి. కుంబాల సురేష్, సిరిసిల్ల జిల్లా,ఇల్లంతకుంట నివాసి. ఈ అరెస్టులతో మోటార్ సైకిల్ దొంగతనాలకు అడ్డుకట్ట పడిందని, ప్రజలు తమ వాహనాల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమీషనర్ సూచించారు.ఈ నిందితులను పట్టుకుని, దొంగిలించబడిన 33 బైకులు స్వాధీనం చేయడంలో కృషి చేసిన టౌన్ ఏసీపీ వెంకటస్వామి , టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటేశ్వర్ వన్ టౌన్, జాన్ రెడ్డి త్రీ టౌన్, ఇతర సిబ్బందిని పోలీసు కమీషనర్ రివార్డు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## మృతదేహానికి నివాళులర్పించిన -ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 27: వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన దున్న రాజు (ఆల్ఫ్రెడ్) గురువారం అనారోగ్యంతో హైదరాబాద్ లో మృతి చెందారు.సూర్యాపేటలోని ఆయన స్వగృహం నందు మృతదేహానికి ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, మత్స్యశాఖ డైరెక్టర్ చింతకాయల వీరేందర్, అవిరెండ్ల సతీష్ మెరుగు భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిఐటియు నాయకుల ముందస్తు అరెస్ట్




శంషాబాద్ ప్రతినిధి జూన్ 27 తెలంగాణ పత్రిక..కార్మికుల వేతనాలు చెల్లించాలని అడిగితే అక్రమంగా అరెస్టు చేస్తున్నారని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అన్నారు.గ్రామపంచాయతీ వర్కర్స్ చలో కమిషనర్ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ను శుక్రవారం నాడు శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో హౌస్ అరెస్టు చేసారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని, గ్రామాలను శుభ్రం చేస్తున్నటువంటి కార్మికులపై ఎందుకు ఈ యొక్క కఠినమైన వివక్షా అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ మొండి ప్రభుత్వం పేద కార్మికులను కనికరించకుండా పరిపాలన సాగిస్తున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడ గత బి ఆర్ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తున్నదని, ఒకవైపు బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు అన్యాయం చేసే చట్టాలను తెస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి తొత్తుగా కార్మికుల యొక్క వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు లేకుంటే ఎక్కడికక్కడ గ్రామాల్లోని మురికి కుంటలుగా మారుతాయని అన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇలా జరగకుండా చూడాలంటే కార్మికులకు వేతనం వెంటనే విడుదల చేయాలి అలాగే అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదని అన్నారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమ్మె కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు.

# క్రైస్తవుల సంక్షేమాన్ని,సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు..

**- దాడుల నుంచి క్రైస్తవులను రక్షించండి..**
**- మీడియా సమావేశంలో జెరూసలేం మత్తయ్య**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్27 తెలంగాణ పత్రిక : తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులపై దాడులు పెరిగాయని, ప్రభుత్వం నుంచి కూడ క్రైస్తవులకు ఆదరణ లభించడం లేదని అన్వేషి టీవీ డైరెక్టర్ జెరూసలేం మత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సికింద్రాబాద్ రిజుమల్ బిల్డింగ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిస్టియన్ మీడియా హెల్ప్ లైన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మీడియాతోమాట్లాడుతూ రాను,రాను క్రైస్తవులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేని పరిస్థితులో తాము ఉన్నామన్నారు.అందుకే ఇటు క్రైస్తవులకు అటు




ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. మైనార్టీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ దీపిక జాన్ గాని, సంబందిత మంత్రి,మంత్రిలు కాంగ్రెస్ అధిష్టానం కూడ తమను పట్టించుకోవడం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం, బీజేపీ,జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ అక్కడ పాస్టర్ లకు జీతాలు ఇస్తున్నారని, జెరుసాలెం ట్రిప్పు కూడ అమలులో ఉందన్నారు.ఇక్కడ తెలంగాణ లో గతంలో ఉన్న జెరుసాలెం ట్రిప్పు ఇప్పుడు లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి తాము ఎన్నికల్లో మద్దతు ఇచ్చినప్పటికీ ఇప్పుడు మాత్రం క్రైస్తవులను పట్టించుకోవడం లేదన్నారు. క్రైస్తవులు ఇకపై తాము ఎదుర్కునే ఎలాంటి సమస్యలైన సికింద్రాబాద్ లో తాము ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ కు వచ్చి చెప్పుకో వచ్చాన్నారు.వారానికి ఏడు రోజులు తాము అందుబాటులో ఉంటామని,త్వరలో క్రిస్టియన్ మీడియా సెంటర్ లో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను,ఒక వెబ్సైట్ ను కూడ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కార్యక్రమంలో భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్ భాస్కర్ ముల్కల, క్రిస్టియన్ ప్రెస్క్లబ్ కన్వీనర్ బిషప్ తేజోమయ పాల్గొన్నారు..

# కైరిగూడ ఓపెన్ కాస్ట్ లో ద్వారా సమావేశం...

తెలంగాణ పత్రిక (కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి): ఖైరీగూడ ఓసీపీ లో గని కార్య దర్శి భాస్కరాచారి ఆహ్వానం తో ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ అధ్యక్షతన ద్వారా సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షులు, యూనియన్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ , కాంపల్లి సమ్మయ్య శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ వక్తలు మాట్లాడుతూ కంపెనీ బి ఐ ఎఫ్ ఆర్ లోకి వెళ్లి నప్పుడు సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ యాజమాన్యం తో మాట్లాడి ప్రభుత్వం నుండి సుమారు 400 కోట్లు ఇప్పించిన ఘనత ఐ ఎన్ టి యు సి కే దక్కుతుంది కార్మికుడికి సొంత ఇంటి పథకం తప్పకుండా ఇప్పిస్తామని పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయిస్తామని తెలిపారు కార్మికుల సంక్షేమం కొరకు ఐఎన్టీయూసీఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆపరేటర్ల ప్రమోషన్ ల విషయము గుర్తింపు సంఘం నాయకులు టెస్ట్ లేకుండానే కాలపరిమితి లో పెద్దలు జనకు ప్రసాద్ గారి దృష్టికి తీసుక వెళ్లి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు కాంట్రాక్టు కార్మికులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పెద్దలుజనక్ ప్రసాద్ గారు ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క కి ఐటీ మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్ళడం జరిగిందని తెలిపారు.ఇక గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు రాజకీయ జోక్యం ఎక్కువైంది అని బయట సమావేశాల లో మాట్లాడుతూ సాయంత్రం మంత్రులు , ఎంఎల్ ఏ ల చుట్టూ తిరుగడం వారి విజ్ఞత వదిలేస్తున్నాం.ఇక టీబీజీకేఎస్ నాయకులు గతంలో మేమే కార్మికుల అన్ని హక్కులు ఇప్పించాం అని గొప్పలు చెప్పే నాయకులు గత యూనియన్ ఎన్నికల్లో పోటీ లో ఉండడం చేతకాక ఏఐటీయూసీ వంచన చేరి మేము చేయబట్టే గెలిచారు అంటూ వారితో పాటుగా కమిటీ లలో పొత్తు పెట్టుకుని వారినే చాతగాని యూనియన్ అని నిందిస్తు మోసం చేసిన యూనియన్ టీబీజీకేఎస్ అని దుయ్యబట్టారు ఈ కార్యక్రమం లో ఏనుగు రవీందర్ రెడ్డి మిట్ట సూర్యనారాయణ సెంట్రల్ డిప్యూటీ సెక్రటరీ సంగెం ప్రకాష్ రావు మందనపు రామ రావు అందె వీరస్వామి పిట్ కార్య దర్శి భాస్కరాచారి ఏరియా కార్యదర్శులు మాధవ కృష్ణ మాసాది నారాయణ బూర శ్రీనివాస్ హుస్సేన్ అంబేద్కర్ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి గోలెం గట్టయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి సోగల వామన్



కుమార్ పిట్ కార్య దర్శులు తిరుపతి కొంక భీమేష్ దుండ్ర రవికుమార్ అసిస్టెంట్ కార్య దర్శులు గుమాస ప్రభాకర్ కొవ్వూరి శ్రీకాంత్ ఏరియా నాయకులు మునీర్ పాషా భాస్కర్ ఎంపీ వెంకటేష్ మేకర్తి మల్లయ్య మేడ మహేష్ కంపెల్లి రమేష్ వెంకటేష్ అడిగొప్పుల స్వామి అడే శ్రీనివాస్ మధు ఆవుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## చిన్నకోడూరులో ఉచిత డ్రైవింగ్ శిక్షణ



**- ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధరరావు**




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 27 (తెలంగాణ పత్రిక): గ్రామీణ పేద కుటుంబాల యువతి యువకుల కోసం ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధరరావు తెలిపారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం కె.వి.ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు, గ్రామీణ యువతీ యువకులు ఈ ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిన్నింటి అబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే మెరుగైన విద్యా బోధన

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
**- పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 27 పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి



వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్



లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్స్ స్కూల్‌ను సీజ్ చేయాలి ఏబీవీపీ డిమాండ్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూన్ 17: పెబ్బేరు మండలంలోని మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నందున, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో నేడు ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడుతూ విద్య ఒక హక్కు, స్కూల్‌లు వ్యాపార కేంద్రాలుగా మారడం బాధాకరం. మాస్టర్ మైండ్స్ స్కూల్ వేలకు వేలు తీసుకుంటూ విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీసుకొస్తోంది. తల్లిదండ్రులపై తీరని ఆర్థిక భారం మోపుతోంది. ఇది తక్షణం ఆపాల్సిన అవసరం ఉంది అని హెచ్చరించారు. ఈ ఆందోళనకు స్పందనగా ఎంఈఓ జె.రాములు స్కూల్‌కి చేరుకొని, పుస్తకాల నిల్వ ఉన్న షట్టర్‌ను సీజ్ చేశారు. వెంటనే మాస్టర్ మైండ్స్ స్కూల్ అనుమతిని వెంటనే రద్దు చేయాలి, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ కార్తీక్, శివ, యోగేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో కల్తీ ఆయిల్. ప్రజల ప్రాణాలతో చెలగాటం



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్27తల్లాడ మండల వ్యాప్తంగా పెరిగిపోతున్న కల్తీ. వంట నూనెలు పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు.కొందరు హెూటల్స్. ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్.లో కల్తీ ఆయిల్ తో. మరియు వెస్ట్ చికెన్ వివిధ పిండి కలిపి ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ లో వాడుతున్నారు. ఈ ఆయిల్ . చికెన్ రైస్ పేరుతో అమ్మకాలు జరుపుకుంటున్నారు పౌడర్ కలిసిన రైస్ తో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు.ఏమి ఆయిల్ వాడుతున్నారో తెలియని వ్యక్తులు టిఫిన్ తీసుకోవడం వల్ల అనారోగ్య వారిని పడుతున్నారు .దీనిపై సంబంధిత అధికారులు స్పందించి.చర్యతీసు కోవాలి. కల్తీ ఆయిల్ మార్కెట్లోకి సప్లై అవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## లింగందాన గ్రామంలో పోచమ్మ గుడి కల సాకారమవుతోంది

**- గ్రామస్తుల కోరికకు స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**
**-1 లక్ష రూపాయలు విరాళంతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం**



షాద్ నగర్, జూన్ 27 (తెలంగాణ పత్రిక):"పల్లె పండుగలకు, పరిరక్షక దేవతలైన పోచమ్మ అమ్మవారికి మన గ్రామాల్లో ఉన్న ప్రత్యేక స్థానం మరచిపోలేం" అన్నారు ఎమ్మెల్సీ కొమటిరెడ్డి నవీన్ రెడ్డి. కేశంపేట మండలంలోని లింగందాన గ్రామ ప్రజలు కొత్తగా నిర్మించ తలపెట్టిన పోచమ్మ గుడి కోసం రూ.1 లక్ష విరాళంను ఎమ్మెల్సీ స్వయంగా గ్రామానికి వచ్చి అందించారు.గ్రామస్తుల మనసులో ఎన్నాళ్లుగానో నలిగిన కోరికను ఎమ్మెల్సీ ఒక్క మాటతో నెరవేర్చారు. నూతన ఆలయ నిర్మాణం ద్వారా భక్తుల విశ్వాసానికి నూతన శకంఆరంభమవుతుందనే భావన గ్రామంలో నెలకొంది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి "ఇది భక్తి కాదు, మన సంస్కృతి గౌరవం. పోచమ్మ అమ్మవారి గుడి అనేది కేవలం ఆలయం కాదు %–% అది మన గ్రామ జీవనశైలికి అద్దం. మీ విశ్వాసానికి నేను అండగా ఉంటాను" అని అన్నారు.గ్రామ పెద్దలు, యువత, మహిళలు అందరూ ఎమ్మెల్సీని ఘనంగా స్వాగతించి, వారి ఔదార్యానికి ధన్యవాదాలు తెలిపారు. క్రిష్ణయ్య, బాలస్వామి, మల్లేష్, రామస్వామి, జంగయ్య ఇస్త్రారి, నాగరాజు వంటి పలువురు గ్రామస్తులు %–% "ఇన్నేళ్లు ఎదురుచూసిన గుడి కల నిజం కాబోతోంది. ఎమ్మెల్సీ గారు మాకు భగవంతుడిలా వచ్చారు" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు శేఖర్ (కొండారెడ్డిపల్లి), తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి (పాపిరెడ్డిగూడ), యారం శేఖర్ రెడ్డి (కాకునూర్), మాజీ ఎంపీటీసీ రాంచందర్, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో భక్తి, ఆనంద వాతావరణం నెలకొంది.

# వయోపరిమితి గండంతో నిరుద్యోగుల్లో గుబులు..

**- నలభైఆరు ఏళ్లకు పెంచిన అందని ద్రాక్షే.....**
**- యాభై ఏళ్లకు పెంచాలని నిరుద్యోగుల డిమాండ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుదీర్ఘ కాలం తర్వాత కొత్త కొలువుల కోసం నోటిఫికేషన్లు జారీ చేయాలని నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయం.ఎన్నో ఏళ్లుగా నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఒకవైపు ఊరట కలిగినా,మరోవైపు వయోపరిమితి అంశంతో గుబులు మొదలైంది. ఇప్పటికే వయోపరిమితి దాటిన నిరుద్యోగులు నిరాశ, నిస్పృహ లకు గురై బిక్కుబిక్కుమంటున్నారు.గత ప్రభుత్వాలు సుధీర్ఘ కాలంగా కొత్త నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో ఆశావహులు ప్రభుత్వ కొలువులకు దూరమయ్యారు. వరుసగా టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ లీకేజీలు మరో పక్క నోటిఫికేషన్లు ఆలస్యంగా రావడం వలన నిరుద్యోగులకు వయోపరిమితి ఒక శాపం లాగా మారిందని చెప్పవచ్చు. కోటి ఆశలతో ఉద్యోగాలు వస్తాయని కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి నోటిఫికేషన్ రాక వయో పరిమితి దాటి ఇంటి దారి పట్టిన నిరుద్యోగుల బాధ వర్ణనాతీతం.తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసినప్పటికీ ఎస్సీ వర్గీకరణ నోటిఫికేషన్లు రాకపోవడం వల్ల నిరుద్యోగులకు వయోపరిమితి గండం గుబులు పుట్టిస్తుంది.ఈ ఏడాది ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తాయని నిరుద్యోగులలో ఆశలు చిగురిస్తున్నా...మరోపక్క వయోపరిమితి దాటిపోయిన నిరుద్యోగుల్లో వైరాగ్యం కలుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దయ తలచి



నిరుద్యోగులకు వయోపరిమితి గండం

నిరుద్యోగులకు మరోసారి వయోసడలింపు ఇస్తే బాగుంటుందని చాలా మంది నిరుద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఉపశమనం వల్ల అనేక మంది లబ్ది పొందుతారు.కొన్ని నెలల నుంచి ఈ ఒక్క నోటిఫికేషన్ కూడా రాక నిరుద్యోగులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.కొత్త ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు వస్తాయని ఆశతో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగడం,స్టడీ సెంటర్లలో పుస్తకాలుతో కుస్తీ పడుతున్నారు.గత ప్రభుత్వం 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలు వరకు వయసు సడలింపు ఇచ్చిన నోటిఫికేషన్లు సరిగా రాక,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండేళ్లు పెంచడంతో నిరుద్యోగులకు కొంత ఊరట లభించింది.మరికొంత వయోపరిమితిని పెంచాలని నిరుద్యోగులతో పాటూ వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఎంతో మంది యువకులు వయోపరిమితి దాటి ప్రభుత్వ కొలువులు పొందే అవకాశాలు కోల్పోయారు.ఈ నేపథ్యంలో నిరుద్యోగ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వయోపరిమితిని పెంచి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.వయసు కటాఫ్ ప్రాతిపదిక తేదీ జూన్ 1 కాకుండా జనవరి 1 గా తీసుకొని,ఉద్యోగ అవకాశాల వయోపరిమితిని 50 ఏళ్లకు పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల కోరికను మానవీయ కోణంలో ఆలోచించి స్పందించాలని కోరుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి స్పందన పై,వేలాదిమంది నిరుద్యోగుల జీవితాలు ఆధారపడి ఉన్నాయనేది నగ్న సత్యం.




# బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికీ ఇల్లిచ్చాం

**- రసమయి ఆరోపలను ఖండించిన మానకొండూర్ కాంగ్రెస్ నేతలు**



కరీంనగర్ టౌన్,జూన్27(తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, పార్టీలకు అతీతంగానే అర్హులకు ఇళ్లు ఇచ్చామని మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రచారి, సంపత్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఉన్నారన్నారు. కొండపలకల గ్రామశాఖ బీఆర్ఎస్ అధ్యక్షునిగా కొనసాగుతున్న బొల్లం శ్రీనివాస్ గౌడ్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన విషయాన్ని వారు వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల కక్షపూరితంగా వ్యవహించి ఉంటే బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి ఇల్లు మంజూరయ్యేదా అని వారు ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నారని వారు చెప్పారు. ఇప్పటికైనా రసమయి బాలకిషన్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారు సూచించారు. నోరుందని రసమయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు అసహ్యించుకుంటారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వలేని రసమయి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంటే జీర్ణించుకోలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇళ్ల పేరిట లంచం తీసుకున్నట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తామని వారు స్పష్టం చేశారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బాలకిషన్ కు లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టిన విషయం మర్చిపోయా బాలకిషన్ అంటూ ఎద్దేవా చేశారు. గోచీ గొంగడి వేసుకొచ్చిన నీకు ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించావో చెప్పాలని రవీంద్రచారి, సంపత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన ఇసుక దందాలు, ఆక్రమణలు, అవినీతి,భూ బాగోతాలు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు. అక్రమ సంపాదనపైన ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై ఎప్పుడూ ఆయనకు లేదన్నారు. అందుకే నియోజకవర్గం అభివృద్ధికి దూరమైందని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా పని చేస్తున్నారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన శాస్తి చేస్తారని వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, బుర్ర శ్రీకాంత్, కనకం అశోక్, కోంద్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, సాయిరి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా హుస్నాబాద్ నియోజకవర్గం

**- 50పడకల మత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంతో ప్రజల్లో సంతోషం..**
**- నాలుగు వరుసల రహదారి శంకుస్థాపనపై సంబరాలు..**
**- విలేకరులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి...**

చిగురుమామిడి,జూన్27 (తెలంగాణ పత్రిక):అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా హుస్నాబాద్ నియోజకవర్గం నిలువబోతుందని,ఎక్కడ లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ,మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఓగులాపూర్ నుండి హుస్నాబాద్ కు వెళ్తూ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వచ్చిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు ఘనస్వాగతం పలికేందుకు ఓలాపూర్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ లో 50 పడకల మత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం,150పడకల ఆసుపత్రి, హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన తదితర కార్యక్రమాలను నలుగురు మంత్రుల చేతి మీదిగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా హుస్నాబాద్ గడ్డపై నలుగురు మంత్రులు వచ్చి హామీలు ఇచ్చి,నియోజకవర్గ ప్రజల్లో మరింత ఉత్సాహాన్ని నింపారని చెప్పారు. హుస్నాబాద్ కు 50సీట్లు మెడికల్ పీజీ సెంటర్ ను మంజూరు చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి మంత్రుల రాకతో కరీంనగర్,వరంగల్, సిద్దిపేట జిల్లా నుండి పెద్ద మొత్తంలో ప్రజలు తరలి వచ్చారని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని, అభివృద్ధి దేయంగా నిరంతరం పనిచేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో బద్దం సుధాకర్ రెడ్డి,బూడిద మహేందర్, బద్దం నారాయణరెడ్డి, బూడిద వెంకట్, పెద్దపల్లి లక్ష్మణ్, బద్దం రాజు, పెద్దపల్లి రాము, ప్రకాష్,రాధాకృష్ణ నవీన్,బండి పోచవ్వ, స్వరూప, బోయిని రాజేశ్వరి, బండి కుమార్, శేఖర్,తదితరులు పాల్గొన్నారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

**- కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి**

హుజురాబాద్ జూన్ 27 (తెలంగాణ పత్రిక)అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎవరు కూడా అదేర పడవద్దని కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అన్నారు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చౌదరి కనుకమ్మ లింగయ్య దంపతులకు తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గు పోసే కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల హయాంలో ఏ ఒక్క పేద ప్రజానీకానికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలు తెలుసుకున్నాడని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంవత్సర కాలంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్



నియోజకవర్గం కూడా 3500 ఇండ్లును కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు మంత్రుల ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు అనుగుణంగా హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయించాడని ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు ఉప్పుల సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చౌదరి కనకమ్మ లింగయ్య జమ్మికుంట



మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాయిత లింగారెడ్డి లను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాయిత లింగారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను విడుదల.



హుజురాబాద్ జూన్ 27 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక మాదిగ కుటుంబ సభ్యులు మేధావులు ప్రజాప్రతినిధులు సోదర సోదరీమణులు విద్యార్థులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ సంఘము నాయకులు పాల్గొన్నారు.

## బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జూన్ 27 (తెలంగాణ పత్రిక) యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం రోజు అకస్మికంగా తనిఖీ చేసినారు.హాస్టల్ లో నిరుపయోగంగా ఉన్న ఆర్ ఓ ప్లాంట్ ని ఉపయోగంలోకి తీసుకురావాలని చెప్పారు.హాస్టల్ కిటికీ లు సరిగా లేకపోవడం మరమత్తులు చేయించాలని,బాత్రూమ్ లు అపరిశుభ్రంగా ఉన్నాయి వాటిని శుభ్రం చేసి డోర్లు సరిగా లేని వాటికి మరమ్మతులు చేయించాలన్నారు.హాస్టల్ విద్యార్థులు హాస్టల్ చుట్టూ చెత్త,చెదారం వేస్తుండటంతో దుర్వాసన,దోమలు వస్తున్నాయని చెప్పడంతో మున్సిపల్ కమిషనర్ తో శుభ్రం చేయిస్తానని చెప్పారు.

## రికవరి శాతాన్ని పెంచాలి





### -రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్

ఆదిభట్ల మున్సిపాలిటీ జూన్ 27 (తెలంగాణ పత్రిక):-రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ శుక్రవారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ను సందర్శించడం జరిగింది.అనంతరం అధికారులతో మాట్లాడుతూ దొంగతనం కేసులో రికవరీ శాతాన్ని పెంచాలని,మాదక ద్రవ్యాల కేసులో సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయాలని,ఎన్ బి డబ్ల్యు కేసులు అన్ని త్వరగతిన పూర్తి చేయాలని,పాత కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను సూచించారు.అనంతరం మంచాల మండలంలో బోడకొండ తండాలోని బోడకొండ జలపాతాన్ని సందర్శించి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కే పి వి రాజు,సీఐ లు రాఘవేందర్ రెడ్డి,మధు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

తెలంగాణలో పురపాలక ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర హైకోర్టు దృష్టి సారించింది. నిర్ణీత సమయంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ప్రభుత్వ స్పందనను కోరింది.రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది..

# .ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య విద్య కళాశాలల్లో వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

### - రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

### - కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జీఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన డాక్టర్ సంగీత సత్యనారాయణ





ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 27 తెలంగాణ పత్రిక ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లుడాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు.వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రినిసందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, నర్సంపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక

### -డెంగ్యూ అండ్ మలేరియాపై అవగాహన ర్యాలీ

నేరేడుచర్ల జూన్ 27 (తెలంగాణ పత్రిక)పురపాలక సంఘాలలో 100 రోజుల అభివృది కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ ఆదేశముల మేరకు తేది: 02.06.2025 నుండి 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 26వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 27.06.2025 శుక్రవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని వివిధ వార్డుల యందు డెంగ్యూ అండ్ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా పట్టణ ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి ఎస్ హెచ్ జి సంఘాలు ఏర్పాటు చేయుటకు మరియు స్ట్రీట్ వెండార్స్ లకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెంప అర్పిలు సర్వే నిర్వహించటం జరిగినది. 2వ వార్డు యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా అర్పిలు, ప్రజా ప్రతినిధులు, ఎస్ హెచ్ జి సభ్యులు, మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష...

### - రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్‌లను ధ్వంసం





కరీంనగర్ టౌన్, జూన్ 27(తెలంగాణ పత్రిక)కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై కూడా చర్చించారు.మోటార్ సైకిల్ సైలెన్సర్‌లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్‌లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, శుక్రవారం నాడు పోలీస్ కమీషనర్ సమక్షంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్‌లను ధ్వంసం చేసినట్లు తెలిపారు.నగరంలో పార్కింగ్ సమస్య ఉందని, దానిని అధిగమించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన ప్రదేశాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ వెల్లడించారు. కరీంనగర్‌లో నేటి నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలైన ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్‌లు జారీ చేయబడతాయని కమీషనర్ హెచ్చరించారు.అందువల్ల, కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పూరిజగన్నాథున్ని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 27: ఇస్కాన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పూరిజగన్నాథ రథోత్సవానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో దిష్టితీసి రాతయాత్రను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రాథోత్సవాన్ని తలపించేల మన ఇందూర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరిజగన్నాథుని రథయాత్రకు దర్శించుకోలేని భక్తులకు ఇందూర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారని అన్నారు.శ్రీకృష్ణ తత్వాన్ని, మహా భగవత్ సమస్త మానవాళి జీవనానికి గల ప్రాముఖ్యతను గత వారం రోజులుగా భక్తులకు భా సప్తాహం ద్వారా తెలియజేశారని అన్నారు.శ్రీకృష్ణుడు సకల శు భాలను అందించి భక్తుల కష్టాలను తీర్చేటటువంటి స్వామి నకు దర్శనమిస్తారని అన్నారు. కలియుగంలో పూరిజగన్నాథుని రూపంలో స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నారని ఆ థయాత్రలో స్వామిని దర్శించుకోవడం రథసేవ చేయడం మహాభాగ్యమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పూరిజగన్నాథుని అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కేంద్రప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుందని అన్నారు అందులో భాగంగా పూరి జగన్నాథ్ ఆలయా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఇందూర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మాణానికి స్థలం మరియు ఆలయ నిర్మాణనికి సహకరిస్తానని తెలియజేసారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది కృపాకర్ రెడ్డి,సిద్ద బలరామ్,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## వాల్గొండ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ




మల్లాపూర్ జూన్ 27 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వాల్గొండ, వాల్గొండ తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ ఎల్లాల జలపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనతడుపుల నర్సయ్య భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జమాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు బొర్రగల్ల రవి, ఏఎంసీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం, నాయకులు గాజుల రాజారెడ్డి, మల్లయ్య, వెంకట్ రెడ్డి, కార్యదర్శులు వసంత్, కవిత, తదితరులు ఉన్నారు.

## లాసెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన రుతిక సన్మానం



బోథ్, జూన్ 27,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రాణికి చెందిన ఎల్కుచి రాజశేఖర్ దీపా దంపతుల కుమార్తె రుతిక కు బోథ్ విడిసి మరియు బోథ్ ఫ్రెండ్స్ క్లబ్సభ్యుల ఆధ్వర్యంలో రుతిక కు వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానించారు.జిల్లాకే పెరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన రుతిక ను అభినందించారు ఆడపిల్ల అంటే ఇంటికే పరిమితం చేస్తున్న కాలంలో తమ తల్లిదండ్రుల ప్రోత్సాహకాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన రుతికకు పలువురు బోథ్ మండల ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు అల్లకొండ పోతన్న,ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్,కోశాధికారి రాయిపెల్లి రమాకాంత్,బోథ్ ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు వైద్య సురేష్,ప్రధాన కార్యదర్శి బుస లక్ష్మణ్,కోశాధికారి కొట్టాల రమేష్ రెడ్డి,కమిటీ మెంబెర్స్,వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, అండ్ స్టాఫ్, రిటైడ్ టీచర్స్,పోశెట్టి,గణపతి,ఎల్కుచి సూర్యప్రకాష్ ఆదిలాబాద్ జిల్లా డి డి సి బ్యాంక్ జనరల్ మేనేజర్, వారి కుటుంబ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెదవీడు లిఫ్ట్ ట్రయల్ రన్ విజయవంతం....



మఠంపల్లి, జూన్ 27(తెలంగాణ పత్రిక మండలంలోని రామచంద్ర పురం తండా కృష్ణా నది వద్ద నిర్మించిన పెదవీడు లిఫ్ట్ ట్రయిల్ రన్ శుక్రవారం విజయవంతం ఐనది. పెదవీడు పరిసర గ్రామాలలో కొన్ని వేల ఎకరాలకు నీటి సరఫరా చేసే పెదవీడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఏజెన్సీల ఆధ్వర్యంలో ట్రయల్ రన్ వేయడం జరిగింది. ప్రాజెక్టులోని మూడు పంపులు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని అలాగే పైప్ లైన్,గేట్ వాల్స్ పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, పెద్దవీడు గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం లు మాట్లాడుతూ భవిష్యత్తులో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎటువంటి ఆటంకాలు లేకుండా పనిచేయడానికి కావలసిన నిధులను హుజూర్ నగర్ శాసనసభ్యులు నీటిపారుదల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై పెదవీడు పరినరసర ప్రాంత రైతులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

## సంగారెడ్డిలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

సంగారెడ్డి కాంసెన్సీ ( తెలంగాణ పత్రిక) జూన్ 27 పూరి జగన్నాథుని దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగన్నాథ్ రథయాత్ర ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ నుంచి ఊరేగింపు ప్రారంభం అయ్యింది. పూరి జగన్నాథుని రథయాత్రను అందంగా అలంకరించి, భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ కోలాటం ఆడుతూ ఆనందోత్సవాల నడుమ రథయాత్ర కొనసాగింది. రథయాత్రలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నేటి యువతరానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని చింత సాయినాథ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, నాగరాజ్ గౌడ్ , లాడే మల్లేశం, విష్ణు, చక్రపాణి తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎస్ ఎస్ జి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**- మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్**

మేడ్చల్ జూన్ 27 (తెలంగాణ పత్రిక):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ కమిషనర్ కె.చంద్ర ప్రకాష్ పట్టణంలోని 22వ వార్డులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం గురించి అవగాహన కార్యక్రమంలో అలాగే నర్సరీ మరియు తడి చెత్త పొడి చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అదేవిధంగా డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పరిధిలో గల ఎస్ ఎస్ జి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్స్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మున్సిపల్ ప్రజల వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చర్చ సేకరించే పనులకు అందజేయాలని. అలాగే మన ఇంట్లోని పాత డ్రమ్ముల్లో డబ్బాల్లో నీళ్ల నిలువ ఉంచకుండా చూడాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ జ్ఞానేశ్వర్ రెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ రామచందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజబాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ జన్మదిన వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు...

**- నా ఆతిధ్యం స్వీకరించి ఆశీర్వదించాలి : ఆదం**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్27 తెలంగాణ పత్రిక : నా జన్మదినం సందర్భంగా సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం లో సికింద్రాబాద్ ప్రజలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నా ఆతిధ్యం స్వీకరించి ఆశీర్వచనాలు అందచేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి ఆదం సంతోష్ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలోని అతిరథ మహారథులు పార్టీలకతీతంగా మంత్రులు, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు భాగస్వాములు అవుతున్నారని చెప్పడానికి ఎంతగానో సంతోషిస్తున్నానని శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.ప్రతి ఏడాది జరుగుతున్న వేడుకలకు విభిన్నంగా ఈ సమ్మేళనం ఉంటుందని చేప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. నా సుఖసంతోషాలతో పాటు కష్టకాలంలో కూడా తన వెంట నడచిన నాయకులు,కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని చెప్పారు.సికింద్రాబాద్ బిడ్డగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో అండగా ఉంటానని హామీనిచ్చారు. సికింద్రాబాద్ ప్రజల ఆశీర్వాదాలతోనే నా భార్య ఉమాదేవి రెండు పర్యాయాలు మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్లకు కార్పొరేటర్ గా, తన సోదరుడు ఆదం విజయ్ కుమార్ సీతాఫల మండి కార్పొరేటర్ గా సేవలందించారని గుర్తు చేశారు.అంతే కాకుండా తన తనయుడు ఆదమ్ సృజన్ విద్యార్థి నాయకుడిగా,ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా సేవలందించడంలో కూడా సికింద్రాబాద్ ప్రజల ఆశీర్వచనాలు ఉన్నాయని గర్వంగా చెప్పుకోగలను.ఇదే విధమైన ఆదరాభిమానాలు చూపిస్తారని,చూపించాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడ్ని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ రోజు రాత్రి మనమంతా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుంటామని,ఆశిస్తూ, మరొక్క సారి పేరుపేరున ఆహ్వానం పలుకుతున్నారని విజ్ఞప్తి చేశారు..

# వికలాంగుల్లో అసాధారణ ప్రతిభ...

**- వీళ్లకు వేదికలు కల్పిస్తే ఎత్తైన శిఖరాలు అధిరోహిస్తారు**

**- హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు**

హైదరాబాద్, జూన్ 27 ( తెలంగాణ పత్రిక): వికలాంగులు సమాజంలో కీలక పాత్ర పోషించగలవని, వారికి అవసరమైన అవకాశాలు కల్పిస్తే తమ ప్రతిభతో అద్భుతాలు సాధిస్తారని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ గుమ్మడి వెన్నెల అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన హెలెన్ కెల్లర్ 145వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక–తెలంగాణ రాష్ట్ర కమిటీ మరియు హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ ఉత్సవాలు జరగడం విశేషం.ఈ సందర్భంగా విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన 30 మంది వికలాంగ విద్యార్థులకు “రామిజా బీ మెమోరియల్ అవార్డులు” అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ “వికలాంగులు ఒంటరి కారు. వారిలో అసాధారణ ప్రతిభ ఉంది. వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చదువు ద్వారానే గౌరవం లభిస్తుంది. వారి కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సాంస్కృతిక శాఖ కృషి చేస్తోంది” అని తెలిపారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక



ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ “ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల వల్ల వికలాంగుల సంఖ్య పెరుగుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం వికలాంగుల హక్కులను కాలరాస్తోంది. చూపు లేకపోయినా ప్రపంచ దేశాలను చుట్టొచ్చాను. సమానత్వం కోసం పోరాటం చేయాలి” అని చెప్పారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి భాషా నావాజ్ ఖాన్ మాట్లాడుతూ“వికలాంగులను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయి. వికలాంగులు చదువుకోవడానికి ప్రోత్సాహం అవసరం” అని వివరించారు.వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల చైర్మన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ మూగ, చెవిటి, అంధులు చదువుకోవడానికి ప్రభుత్వ ప్రాథమిక విద్యాసంస్థలు లేవు. సైగల



భాష అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలి” అని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు.టీ ఏఎస్ ఎల్ పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు కె. నాగేందర్,ప్రధాన కార్యదర్శి ఇమద్ ఖాన్ రూమన్,జిర్డ్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ టి. అనురాధ,వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు వరమ్మ,కోశాధికారి ఆర్. వెంకటేష్,రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రాజు, కాషప్ప, స్వామి, ఉపేందర్, గంగాధర్, యశోద,హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ అర్ముగం,రంగారెడ్డి జిల్లా నుంచి హాజరైన ఆశన్న గారి భుజంగ రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు తమ హక్కుల కోసం ఉద్యమించాలి. వారికి సరైన గుర్తింపు రావాలి. సామాజిక మద్దతు లేకుండా వారికి ఎదుగుదల కష్టమే. ప్రభుత్వం వికలాంగుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి” అని అన్నారు.

# ప్రతి జిల్లాలో ఆయిల్ ఫాం సాగు చేయాలి..!

**- తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి**

**- కోహెడ మండలంలో ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించిన రాష్ట్ర మంత్రులు.**

హుస్నాబాద్, జూన్ 27 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలోనే ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు కోహెడ మండలంలోని సముద్రాల దగ్గర ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న తోటను పరిశీలించారు. అనంతరం రైతులతో ముచ్చటించారు ఆయిల్ ఫామ్ సాగు పట్ల రైతులు శ్రద్ధ చూపించాలని ఎక్కువ దిగుబడి సాధించే విధంగా ఆయిల్ ఫామ్ తోటలను పెంచడానికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీ ఇస్తుందని కాబట్టి రైతులు ఎక్కువ సంఖ్యలో ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలని అన్నారు సాగుతో మంచి దిగుబడి సాధించి రైతులు లాభాల బాట పట్టే అవకాశం ఉందని అన్నారు సిద్దిపేట జిల్లాలో త్వరలో అయిల్ పామ్ పరిశ్రమ ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా దేవ మల్లయ్య**

మల్లాపూర్ జూన్ 27 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రంలో స్థానిక కన్యక పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో శు క్రవారం రోజున లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవ మల్లయ్య, కార్యదర్శిగా క్యాతం సురేష్ రెడ్డి, కోశాధికారిగా మిట్టపల్లి మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గౌరు నగేష్, పిఆర్వోగా మోర సతీష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దేవ మల్లయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటికీ ఎంతో మందికి కంటి ఆపరేషన్లు నిరుపేదలకు బియ్యం పంపిణీ వంటి ఎన్నో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాం, ఇప్పుడు ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి లయన్స్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. అనంతరం వీరిని మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ లైయాన్స్ క్లబ్ అధ్యక్షులు, రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, తోట రాజారామ్, సాదుల వెంకటస్వామి, ఏనుగు రాంరెడ్డి, సభ్యులు తోట రాజారెడ్డి, సుతారి రాజేందర్, మార్గం రాజేశ్వర్, రంగురామా గౌడ్, ముత్యాల రమేష్ తోట శ్రీనివాస్, పుప్పాల మహేష్, నాయకులు బండి లింగస్వామి గౌడ్, బిట్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు



## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్. జిల్లా గౌరవ అధ్యక్షులు. కొత్తపల్లి సోమయ్య మాదిగ. %డ% కొప్పుల రమేష్ మాదిగ.

కొత్తగూడెం ఆర్సి జూన్ 27 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్న పాలెం గ్రామం లో ఎమ్మార్పీఎస్.జిల్లా నాయకులు చెంగల గురునాథం మండల నాయకులు చెంగల నరసింహా రావు చెంగల నాగరాజు ల బాబాయి, చెంగల చిన్న వెంకయ్య దిశ దిన కర్మ కార్యక్రమం లో పాల్గొని క్రీస్తు శే షులు చెంగల చిన్న వెంకయ్య, చిత్ర పటానికి నివాళ్ళులు అర్పించిన ఎమ్మార్పీఎస్. జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఇసంపల్లి కృష్ణ మాదిగ , నల్లగట్ల వెంకన్న మాదిగ ,వంగూరి రామ్మూర్తి మాదిగ ,మహాజన మహిళా సమాఖ్య జిల్లా నాయకు రాళ్ళు మేకల లత, తెల్లం సమ్మక్క, నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉసికల కొండయ్య మాదిగ మిరియాల వెంకటేశ్వర్లు మాదిగ,కొప్పుల రమేష్ మాదిగ, రాయల శ్రీ హరి , దెబ్బేందల సాయి కుమార్, కొప్పుల నాగమణి , కుమారి



తదితరులు పాల్గొని నివాళ్ళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు మ్మార్పీఎస్, ఎంఎస్పి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

## ఘనంగా డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ జన్మదిన వేడుకలు..

హుజురాబాద్ జూన్ 27 (తెలంగాణ పత్రిక) డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్, కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో కొత్త ప్రకాశ్ జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువ తో సన్మానించారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు జిల్లా కోర్టు పిపి జూలూరి శ్రీరాములు,సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, తునికి పవన్ , కటకం శ్రవణ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజాల విజయ్ భాస్కర్, జి విలాస్ రావు, కొండూరి మహేందర్ గౌడ్, గుజ్జ సతీశ్ ,డి.వి.రమణ, చంద్రపాటి కిరణ్ కుమార్ , చెప్యాల శ్రీనివాస్,




కొత్త నరసింహారెడ్డి, ముని వేణు గోపాల్, గిన్నె సతీష్, తదితరులు పాల్గొని కొత్త ప్రకాశ్ కు జన్మ దిన శుభాకాక్షలు తెలిపారు.

## కోనాపూర్ పాఠశాలలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం.

**- దాతల సహకారంతో మాజీ ప్రజాప్రతినిధుల కృషితో...**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 27.బాన్స్ వాడ నియోజకవర్గం లోని ప్రభుత్వ జిల్లా సెకండరీ ఉన్నత పాఠశాల కోనాపూర్ నందు విద్యార్థిని విద్యార్థుల కొరకు డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టుటకు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. వారి సహకారంతో పాఠశాలలలోని డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి ప్లాంటును ప్రారంభించారు. ఆర్థిక సాయం అందజేసిన దాతలు మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు దేశ్ ముఖ్ నిజామాబాద్ ప్రతిభా హాస్పటల్ డాక్టర్ మోతిలాల్ హన్మాజిపేట్ మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తరఫున ఆర్థిక సహాయం అంద చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాటర్ ప్లాంట్ నిర్మాణం దాదాపు 35వేల రూపాయల ఖర్చుతో చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ పాఠశాల చైర్మన్ విట్టవ్వ



మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ ముఖ్ మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి అంజగౌడ్ ఉపాధ్యాయులు అంజయ్య నబి రమేష్ నర్సింగ్ రావు శివప్రసాద్ ప్రేమ్ కిరణ్, సౌజన్య సుజాత రాణి అనిత సేహ శ్రీనివాస్ చందర్ వీరేశం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసంలో కుమ్మర శాలివాహన సేవా సంఘం మహాలక్ష్మిఅమ్మకు తొలి బోనం

రాయికల్ 27 జూన్ ( తెలంగాణ ప్రతిక): ఆషాఢ మాసం పురస్కారించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కుమ్మర శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మకు తొలి బోనాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. అనంతరం అమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడి ,పంట సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సకాలంలో, సమృద్ధిగా కురిగి,పంటలు పండాలని మహాలక్ష్మీ అమ్మని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొత్తపెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం గంగాధరి నందు, కొడిమ్యాల మహేష్,



సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని దాటి నృత్యంలో రాణిస్తున్న అంజనశ్రీకి ఘన సన్మానం

రాయికల్ జూన్ 27(తెలంగాణ ప్రతిక): కళకు శరీర ప్రమాణాలు అడ్డుకావు%ఔ% ప్రతిభే ప్రమాణం అనే మాటను నిజం చేస్తూ అంగవైకల్యాన్ని అధిగమించి శాస్త్రీయ నాట్యంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న కుమారి అంజనశ్రీకి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రగతి హైస్కూల్ లో ఘనంగా సన్మానం జరిగింది.స్కూల్




యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థులు అంజనశ్రీ ప్రతిభకు మన్ననలు తెలిపారు. ఆమెను చూసి 'జూనియర్ సుధా చంద్రన్' అంటూ పలువురు అభినందించారు.అంగవైకల్యంతోనూ తన కలలను వదలకుండా, నృత్యంలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న అంజనశ్రీ ప్రయాణం ప్రతి విద్యార్థికి, ప్రతి కళాభిమానికి ప్రేరణగా నిలుస్తుందని చైర్మన్ ఎ. మచేందర్ రెడ్డి పేర్కొన్నారు.సంప్రదాయ నాట్యాన్ని ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న అంజనశ్రీకి వేదికపై సన్మానంతో పాటు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు స్పీకర్లు మాట్లాడుతూ,అంజనశ్రీ నిరంతర కృషి,ఆత్మవిశ్వాసం,శ్రద్ధ ప్రతి యువతికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, ట్రస్ట్ చైర్మన్ మచేందర్ రెడ్డి, యోగ గురువు రాజారెడ్డి,మచ్చ దేవదాస్ మాస్టర్,బొమ్మకంటి గౌతమి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు వృత్తికి వన్నె తెస్తున్న ప్రజా దీవెన విలేఖరి వెంకటరత్నం

**- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి -**

కోదాడ బీ జూన్ 27 ( తెలంగాణ పత్రిక )జర్నలిస్టుగా ప్రజా దీవెన దినపత్రిక ఇంచార్జ్ బంక వెంకటరత్నం సేవలు ప్రశంసనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటరత్నం జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ఆరు పదుల వయసు దాటిన అవిశ్రాంతంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండే బాధ్యతమైన జర్నలిస్టు వృత్తిలో ఉంటూ వెంకటరత్నం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వెంకటరత్నం ని ఆదర్శంగా తీసుకొని విలేకరులు జర్నలిస్టు వృత్తికి వన్నె తేవాలన్నారు. వెంకటరత్నం నిండు నూరేళ్లు జర్నలిస్టుగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కారింగుల అంజన్న గౌడ్, సోంపం గణేష్,



పిడమర్తి గాంధీ, మాతంగి సురేష్, కాసర్ల సత్యరాజు, వేపూరి సుధీర్, కుడుముల సైదులు, సంపత్, వాసు, ఆళ్లూరి చరణ్, శివ, తునగర్ సైదులు,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన డి.ఎం. ఈ. బృందం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 27)గంటలకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడుకేషన్ రాష్ట్ర సంచాలకులు డా. నరేందర్ కుమార్, డా. ఇందిర, గాంధీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు బృందం మెడికల్ కళాశాలను సంధర్శించి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారుగతంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్ కళాశాలలను ఆన్లైన్ విధానంలో స్టాండర్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు అందించేవారు. ఇప్పుడు కళాశాలల నిర్వహణలో ప్రభుత్వానికి ప్రజలనుండి అనేక ఫిర్యాదులు రావడం వల్ల రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా మెడికల్ కళాశాలను సంధర్శించి కాలేజ్ లో అన్ని వసతులు, సౌకర్యాలు, సిబ్బంది, నిర్వహణ పరమైన అన్ని విభాగాలను పరిశీలించి జిల్లా కమీటి ఆధ్వర్యంలో పరిశీలించిన విషయాలను అంతర్గత సమావేశం ద్వారా సమిక్షిస్తారు. ఈరోజు డి.ఎం.ఈ. రాష్ట్ర బృందం ఖమ్మం మెడికల్ కళాశాలలోని అన్ని విభాగాధిపతులను కలిసి ఆ విభాగం ఎలా వుంది, అందులోని రూం , ఫర్నీచర్ మొదలైన వాటి పరిస్థితి ఎలా వుంది, తగినంత సిబ్బంది వున్నారా, వాటర్, ఎలెక్ట్రిసిటీ, సానిటేషన్ విషయాలు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ నుండి మరియు ఇతర కళాశాల సిబ్బంది నుండి కూడా సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అన్ని వివరాలను కళాశాల



ప్రిన్సిపాల్ మరియు బాధ్యతాయుతమైన అధికారులను అడిగి తెలుసుకున్నారుతదుపరి అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్ )డా. శ్రీజ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించగా స్టేట్ మెడికల్ కౌన్సిల్ బృందం తమ పరిశీలనలో వచ్చిన విషయాలను వివరించారు. మరిన్ని సదుపాయల కోసం విస్తృతంగా చర్చించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, ఖమ్మం మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ , మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డా. సృజన తదితరులు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బృందంతో వున్నారు.

## ముస్తాబాద్ మండల బిజెపి కార్యవర్గం ఎన్నిక

**- ప్రధాన కార్యదర్శిగా ఎదునూరి గోపికృష్ణ**

ముస్తాబాద్ ప్రతినిధి జూన్ 27 (తెలంగాణ పత్రికముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండలశాఖ అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారము రోజున జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆదేశానుసారం మండల కార్యవర్గ నియామకం ఎన్నిక నిర్వహించారు.ఉపాధ్యక్షులు లు గా



కాసోడి రమేశ్, గుండవేణి తిరుపతి, చికోటి మహేశ్, బెదుర ప్రశాంత్ లు ప్రధాన కార్యదర్శి: ఎదునూరి గోపికృష్ణ,బుచ్చెల్లి మహేశ్వరి, కార్యదర్శులుగా:నర్ర ప్రశాంత్,సర్దాని నందం, నాంపల్లి కనుకయ్య ,మీస స్వామి,కోశాధికారిగా: జిల్లెల్ల మల్లేశం ను నియమించారు.అనంతరం 34 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**- ఇద్దరి పై కేసు నమోదు రీమాండ్ కు తరలింపు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 27రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై రమాకాంత్ పత్రికల ద్వారా తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ రైసును ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ దరకు రైస్ మిల్లులో అమ్ముతున్న కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భవానిపేట గ్రామానికి చెందిన భూక్య నరేందర్ తండ్రి మోతిరాం,బానోతు మోహన్ తండ్రి రవీందర్ అనే ఇద్దరు వ్యక్తులు గంభీరావుపేట్ లోనీ ముస్తఫానగర్ గ్రామ శివారులో టీవీఎస్ ఎక్సెల్ రెండు మోటర్ సైకిల్ వాహనాలలో ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంతో తరలిస్తుండగా ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్ శ్రీను, కరీం పట్టుకున్నారు నిందితులను పోలీస్ స్టేషన్ కు



తరలించారు వారిపై నమోదు చేసి రిమాండ్ తరలించినట్టు ఎస్సై రమాకాంత్ తెలిపారు

## సబ్ స్టేషన్ పరిధిలో కరెంటు తీగలపై తెగిపడ్డ చెట్టు కొమ్మలు..

నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక చాలా సంవత్సరాలుగా ఎండిపోయిన పెద్ద వృక్షం మెయిన్ లైన్ కరెంటు తీగల మీద ఉన్నది అని పలుమార్లు వార్డు ప్రజలు దొడ్డ రమేష్ ,మోతిలాల్ ,స్థానిక మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కరెంట్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన స్పందించకపోవడంతో...శుక్రవారం రోజు చెట్టు కొమ్మ విరిగి కరెంటు మెయిన్ లైన్ తీగల పైన పడి ఒక్కసారిగా మాటలు రావడం జరిగింది..ఇట్టి విషయం తెలియగానే స్థానిక కౌన్సిలర్ కరెంట్ అధికారులకు సమాచారం



అందించి..కరెంట్ తీగలు పై పడిన కొమ్మలను తొలగించి..మరమ్మతులు చేయించి విద్యుత్ అంతరాయం లేకుండా చేయడం జరిగింది..1వ వార్డులో ఇంకా 3 చోట్ల కరెంట్ తీగలకు అనుకొని పెద్ద వృక్షలు ఉన్నాయి..కావున అధికారులు వీలైనంత త్వరలో కరెంట్ తీగలకు అనుకొని ఉన్న కొమ్మలను తొలగించి...ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుతున్నాము..1వ వార్డు మాజీ కౌన్సిలర్.. దేవోజు తిరుమల సదానందం..

## తెలంగాణ పత్రిక ఎఫెక్ట్


తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

కమిషనర్ గారు ఈ రోడ్డుని కాస్తా పట్టించుకోరా!

తెలంగాణ పత్రిక జూన్ 20 ఖమ్మం స్టాపర్/ వైరా ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని ఐదో వార్డు కమ్మవారి కళ్యాణ మండపం రోడ్ లో ఉన్న వాణి వివేకానంద విద్యాలయంకు వెళ్లే రోడ్డులో ఇరువైపులా రోడ్డు అడవిని తలపిస్తుంది. ఈ మార్గంలో రోజుకు వందలాది మంది విద్యార్థులు చదువు కోసం వెళ్లవలసి వస్తుంది. ఏ క్షణాల్లో ఏం జరుగుతుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వస్తున్న సమయంలో రోడ్డుపై విష సర్పాలు కనిపిస్తున్నాయని ,తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను కమిషనర్ గారు తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

తెలంగాణ పత్రిక జూన్, జూన్ 27 ఖమ్మం స్టాపర్/ వైరా ఈనెల 20న తెలంగాణ పత్రిక లో ప్రచురించబడిన కమిషనర్ గారు ఈ రోడ్డు కాస్త పట్టించుకోరా! అనే అనే టైటిల్ తో వార్త ప్రచురించబడింది ఈ వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ చింతా వేణు మున్సిపాలిటీ కార్మిక సిబ్బందితో చెట్లను తొలగించారు. వైరా మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో కమ్మవారి కల్యాణ మండపం వెళ్లే రోడ్డు ఇరువైపులా ఉన్న ముళ్ళపొదల వలన విద్యార్థులు ఇబ్బందులు గురి అవుతున్నారని తెలంగాణ పత్రిక దృష్టికి తీసుకురాగా కమిషనర్ గారు కాస్త ఈ రోడ్డును పట్టించుకోరా అనే ఆర్టికల్ దీంతో సమస్యను పరిష్కరించిన తెలంగాణ దినపత్రికకు తెలంగాణ అవార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## కామ్రేడ్ డి వి.కృష్ణ నివాళు లర్పించిన కమ్యూనిస్టు నాయకులు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 27 అమరచింత మండల కేంద్రంలో సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ ఉమ్మడి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు ఈ సభకు ఉమ్మడి జిల్లా కార్యదర్శి సిహెచ్ రామచందర్ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తలుగా సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం కృష్ణ టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం హాజరయ్యారు కామ్రేడ్ డీవీకే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివి కృష్ణ నిరంతరం విప్లవ స్వప్నకుడు విప్లవ ఉద్యమ నిర్మాత తను మరణించే వరకు విప్లవ రాజకీయాల వృద్ధి కోసం పరితపించాడు మరణం వెంటాడుతున్న కమ్యూనిస్టు రచనలను సాగించిన ప్రజల నేత తను మారుతున్న కాలానుగుణంగా భారత విప్లవ పంతాకు తుది మెరుగులు దిద్దిన ఉద్దండుడు శోధించడం సాధించడం ఆయన నైజం శాస్త్రీయ సోషలిజం అంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంతా రూపొందించుకోవడమే అని చాటిన అగ్ర నాయకుడు కామ్రేడ్ డివి కృష్ణ ఆయన అమరత్వానికి జోహార్లు ఆయన ఆశలకు పదును పెడదాం విప్లవ రాజకీయాల ను ఎత్తి పడదాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టి అరుణ్ కుమార్ సి హనుమంత్ శ్రీ వెంకటేష్ సాంబశివుడు సి రాజు కే రాజన్న మస్లామని కే కురుమన్న ప్రేమరత్నం సామేలు ఏసన్న దేవదానం కోళ్ల వెంకటన్న బాలు సీతారాం అంజి చింతల అన్న భక్తరాజు సుమిత్రమ్మ గీతా బాయ్ శ్యామలమ్మ సుశీలమ్మ సువార్తమ్మ కృష్ణవేణి దేవమని కవిత గౌస్ జగదీష్ ఆంజనేయులు ఆశన్న అంజి నాగన్న మురళి కొండన్న చంద్రన్న వెంకటన్న రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ జిల్లా హెూంగార్డ్స్ విభాగానికి వులెన్ జాకెట్స్

### - ప్రధానం చేసిన పోలీస్ కమిషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 27:వర్షాకాలం మరియు చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతదన్న ముందు జాగ్రత్తలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి.సాయి చైతన్య, ఐపీఎస్., నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం మరియు చలి కాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని విధినిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్ , వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ తిరుపతి తదితరులు గలరు.



# ఎన్నికలు ఏవైనా ముదిరాజ్ లే పైచేయి సాధించాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే పోరాటం ఆగదు.**
**- ముదిరాజులను బీసీ.డి నుండి ఏ మార్పించడమే లక్ష్యం**
**- శాసన మండలి డిప్యూటీ స్పీకర్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్**
**- దుగ్గొండి మండలంలో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం**





నర్సంపేట జూన్ 27 తెలంగాణ పత్రిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఏ ఎన్నికలైనా ముదిరాజ్ కులస్తులు ప్రజా ప్రతినిధులుగా పై చేయి సాధించాలని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ స్పీకర్,ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ రాష్ట్ర ముదిరాజ్ కులస్తులు పిలుపునిచ్చారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామాల్లో గల వందన గార్డెన్ లో ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు,నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు,శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేబోయిన అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ముదిరాజ్ కులస్తులను బీసీ.డీ నుండి బీసీ.ఏ లోకి మార్చడం కోసం అనేక ప్రయత్నాలు జరిగాయని ఆనాటి దిగంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవో ద్వారా అమల్లోకి తీసుకచ్చామని ఐనప్పటికీ హైకోర్టులో వేసిన పిటిషన్ ద్వారా సాధించుకోలేకపోయామని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే ముదిరాజ్ కులస్తుల రిజర్వేషన్ కోసం పోరాటం మరోసారి కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారుగతంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సకల జనుల సర్వేతో పాటు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి కులగణన సర్వేలో కూడాముదిరాజ్ జాతి అత్యున్నత స్థాయిలో ఉన్నదని సర్వేలు చెప్పుతున్నాయని బండ ప్రకాష్ వివరించారు.రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు పటిష్టంగా ఉన్న ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిధ్యం లేని పరిస్థితి నెలకొన్నదని రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో ఉన్న ముదిరాజ్ బిడ్డలు ఏకమైతే అన్ని పంచాయితీలు మనవే అని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ ల సంఖ్యను పెంచుకోవడానికి ఏపార్టీ ఐనా ఐక్యతతో సీట్లు సాధించుకోవాలని తెలిపారు.రాజకీయ పార్టీలు సీట్లు ఇవ్వకున్న ముదిరాజ్ జెండాతో ప్రజా ప్రతినిధులుగా గెలువాలే అని శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ పిలుపునిచ్చారు.సర్పంచులు,జెడ్పీటీసీలు,ఎంపీటీసీ కోసం గెలిపించుకోవడం కోసం ప్రధాన బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పార్టీల నుండి సీట్లు సాధించుకోవాలన్నారు.మహిళా రిజర్వేషన్ ప్రకారం మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఎక్కువగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ఆకాశాలను కల్పించుకోవాలని సూచించారు.పట్టణాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలు పోటీచేయాలన్నారు.గతంలో 150 మత్స్య శాఖ సొసైటీలు ఉంటే తెలంగాణ వచ్చాక 6 వేల సొసైటీలను తీసుకువచ్చామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముదిరాజ్ కులస్తుల రిజర్వేషన్ అమలు కోసం ప్రధాన,ప్రతిపక్ష పార్టీలలో ఉన్న ముదిరాజ్ ప్రజా ప్రతినిధులతో హైదారాబాద్ లో సమావేశం పెట్టబోతున్నట్లు తేల్చిచెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్న ఒక్క పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులు ముందుకొస్తున్నారని ఇదే తరహాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తుల ఐక్యతచాటాలని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ ఐక్యతతో ఉంటే అన్ని హక్కులకు సాధించుకోవచ్చని తెలిపారు. కులబలం ఉంటేనే రాజకీయ పార్టీల్లో సీట్లు సాదించుకోవచ్చని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్ రాష్ట్ర ముదిరాజ్ కులస్తులు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో 13 వేల గ్రామ పంచాయితీ ఉంటే ముదిరాజ్ కులస్తులు ముదిరాజ్ సొసైటీలతో పటిష్టంగా ఉన్నారన్నారు.తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న ముదిరాజ్ కులస్తులు కీలకమని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ఆ ఎన్నికల్లో కులబలం ఉంటేనే రాజకీయ పార్టీల్లో సీట్లు లభిస్తాయి.సీట్లు సాధించి ప్రజా ప్రతినిధులుగా ఎదగచ్చని తెలిపారుసామాజికంగా,ఆర్థికంగా ఎదగాలన్న సమిష్టిగా ఉండాలి.గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముదిరాజ్ లకు బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని ప్రత్యేక జీఓను ప్రస్తుత శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ తెప్పించారు.నేడు ఆయన వెంటే ఉంటూ హక్కులను సాధించుకోవాలని ముదిరాజ్ కులస్తులు వివరించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొనెల రవీందర్, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ, జిల్లా మత్స్య శాఖ ప్రమోటర్ సోమయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు బుస మల్లేశం జిల్లా గౌరవాధ్యక్షుడు జిలుకల కొమ్మాలు, నీరటి సదానందం, గుంటిక సోమయ్య పోలు అమర్ చందు,గుండా రాకేష్, ముద్రపోయిన సుధాకర్,భీమ్ రాజ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు పల్లె రమేష్, నూనె నర్సయ్య హంస విజయరామరాజు ముద్రబోయిన వెంకన్న రావుల రాజు తోట సాంబయ్య పిట్టల భాస్కర్ అన్నబోయిన లింగయ్య పంబాల కోటి కెవ్వ శివకాశి బోనాల భరత్, జిల్లా పరిధిలోని మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'కు వినతిపత్రం

**- వాడబలిజ సేవా సంఘం. రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్.**





వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జూన్ 27 హైదరాబాద్'లోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ కార్యాలయంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా'తో సన్మానం చేసినా వాడ బలిజ సేవా సంఘం నాయకులు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ. మీరు చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది అని, అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక సంవత్సరాలు నుంచి జీవిస్తున్న మా వాడ బలిజ కులస్తులు అనేక రకాలుగా వివక్షతకు గురౌతూనే ఉన్నారు. 1/70 యాక్ట్ చట్టం తీసుకువచ్చి ఏజెన్సీ'లో ఉంటున్న బీసీల'ను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా జీవన స్థితిగతులు మాత్రం మారడం లేదు, కావున మీరు మా సమస్యలను మండలిలో చర్చ పెట్టి సమస్యల పరిష్కారానికి మార్గం చూపెట్టాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'ను కోరాడం జరిగింది అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ. తప్పకుండా మీ గొంతుకగా మీ సమస్యల సాధనకై మండలిలో మాట్లాడి మీ పక్షాన నిలబడి పోరాటం చేస్తానని, బీసీ ఉద్యమంలో మనమందరం భాగస్వామ్యమై రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని... నేను మీ ప్రాంతానికి వచ్చి అన్యాయానికి గురవుతున్న బీసీ ప్రజలను మేల్కొలుపుతానని తెలియజేశారు.తదనంతరం బీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి వాడబలిజ కులస్తుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చి మా పిల్లల విద్యాభివృద్ధికి గోదావరి పరివాహక ప్రాంతంలో మా పిల్లల భవిష్యత్తు కొరకు బీసీ గురుకులాలు ఏర్పాటు చేయాలని అట్లాగే ఏకలవ్య స్కూల్ ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించి రాజ్యసభలో చర్చించి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎల్లవేళలా మీ కుల సంఘానికి అందుబాటులో ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో.తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య , తీన్మార్ మల్లన్నటి రాష్ట్ర కమిటీ సభ్యులు అచ్చునూరి కిషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, వాజేడు మండల యూత్ ప్రెసిడెంట్ బొల్లె విజయబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పుల రామకృష్ణ, అల్లి నరేష్, ముత్తబోయిన ప్రసాద్, అల్లి రాంబాబు, గగ్గూరి క్రిష్ణార్జునరావు, కొప్పుల మల్లికార్జునరావు, మెట్టుబెల్లి సుధాకర్, కొప్పుల నారాయణ, కొప్పుల అబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# నేరరహిత సమాజమే ధ్యేయంగా సమిష్టి కృషి పోలీస్ చేయాలి




**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- రానున్న పంచాయితీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఉండాలి**
**- ప్రతి ఒక్క రికార్డును క్రమం తప్పకుండా ప్రతిరోజు నవీకరించాలి.**
**- జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం**



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 27: వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన గ్రేవ్ కేసులను పరిశీలించారు, ఆయా కేసులలో విచారణలో అధికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. యాక్సిడెంట్ కేసులలో పోలీస్ అధికారులు ఎలాంటి విచారణ కొనసాగిస్తున్నారో పరిశీలించి పోలీస్టేషన్లలో మిస్సింగ్ కేసులు, దొంగతనం కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎలక్షన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమకు సమాచారం అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని తెలిపారు. సిబ్బందికి క్రమశిక్షణ తప్పనిసరి అని, విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ మరియు పోలీస్టేషన్ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలని తెలిపారు. పోలీ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే విధంగా సిబ్బందిని కేటాయించి వారికి పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించే విధంగా చూడాలన్నారు. పోలీస్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారి ఎలాంటి ముఖ్యమైన కేసులలోలైన సంబంధిత స్టేషన్ అధికారికి సమాచారం అందించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలన్నారు. పోలీస్టేషన్లో ఎలాంటి అనవసర వాహనాలు లేకుండా దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను పూర్తి చేయాలని సూచించారు. డయల్ 100 పోలీస్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసులు ప్రజల కోసం విధులు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అత్యవసర సమయంలో నైన డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డీసీఆర్బి, ఐటి కోర్ సిబ్బంది, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ కార్యవర్గం నియామకం



సిరిసిల్ల టౌన్ జూన్ 27 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ప్రకటించారు. పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా మోర శ్రీహరి, ఆంకారపు రాజు, కాంభోజ శ్రీధర్, పల్లికొండ నరసయ్య నియామకమయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొండ నరేష్ , మెరుగు శ్రీనివాస్, కార్యదర్శులుగా కోడం రవి, సూరం వినయ్, పంపరి అర్జున్, కోడం శ్రీనివాస్, కోశాధికారిగా ఇంజపూరి మురళి నియామకమయ్యారు. వీరిని జిల్లా పార్టీ అధ్యక్షులు గోపి, పట్టణ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ లు అభినందిస్తూ పార్టీ బలోపేతానికి కార్యవర్గం కృషి చేయాలని కోరారు.

# వార్డు అధికారులందరూ తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 27 (తెలంగాణ పత్రిక)వార్డు అధికారులందరూ తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.శుక్రవారం రోజున భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులు,సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ముఖ్యంగా వార్డు అధికారులందరూ వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు.వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది.వార్డు ఆఫీసర్ ఆఫీస్ లో ఉండకుండా వార్డులో తప్పక ఉండాలన్నారు.వార్డు అధికారి తప్పనిసరిగా ప్రతిరోజు వార్డుల యందు ఉదయం మరియు సాయంత్రం సందర్శించాలని,ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని, ప్రతి వార్డు యందు వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని,ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనగా నీటి సమస్య, వీధిలైట్ల సమస్య,శానిటేషన్ సమస్య,మరణ లేదా జనన ధ్రువీకరణ పత్రాల



కొరకు,ఇంటి పన్ను విధింపు, మ్యుటెషన్,భవన నిర్మాణం అనుమతులు,వృత్తి వ్యాపార లైసెన్సులు, వాణిజ్యపరమైన పన్నులు,ఆస్తిపన్ను నీటిపన్ను మరియు ఇతర పన్ను వసూళ్లు మొగ్గ పనులన్నీ కూడా వార్డు అధికారి అందుబాటులో ఉండి ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.వార్డులో ఆర్.పి.లు తిరుగుతూ ప్రభుత్వ పధకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తదుపరి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి




వార్డుల వారీగా యొక్క నిర్మాణ పురోగతిపై సమీక్షించడం జరిగింది.ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం,తహసిల్దార్ అంజిరెడ్డి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,రెవెన్యూ అధికారి,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులకు మెనూ ప్రకారం పోష్టికాహారం అందించాలి



**- రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 27 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు మెనూ ప్రకారం పోష్టికాహారం అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున మోత్కూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ విద్యార్థిని,విద్యార్థులతో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడగగా విద్యార్థులు పాఠశాలలో మంచి రుచి కరమైన భోజనం అందిస్తున్నారని అదనపు కలెక్టర్ కు తెలిపారు.మెనూ ప్రకారం ఇదే విధంగా రుచికరమైన రోజు ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలని సంబంధిత అధికారులను కోరారు.వంట గదిని ఎప్పటికపుడు శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ,ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంట మోత్కూరు ఎమ్మార్వో జ్యోతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం...

**- దాన్యం ఆరబెట్టే యంత్రాలను కొనుగోలు- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 27:వ్యవసాయ సీజన్లో ధాన్యం పండించిన రైతులకు ఎదురయ్యే ప్రధాన సమస్య దాన్యం లో తేమ శాతం ఎక్కువగా ఉండడం. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చినట్లయితే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుంది. అవగాహన లోపం,ధాన్యం వెంటనే మార్కెట్ కు తరలించాలనే ఆత్రుత తో రైతులు పంట కొత తర్వాత ధాన్యాన్ని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కు తరలించడం వల్ల తేమశాతం ఎక్కువగా ఉండడం వల్ల ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం తెలిసిందే. దీనివల్ల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో రోజుల తరబడి ఉంచి ఆరబెట్టాల్సి రావడం, ఈ సమయంలో వర్షం కురిస్తే తిరిగి ధాన్యం తడవడం ,ఇటు రైతులు, అటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం అనేక సమస్యలను ఎదుర్కొంటున్న విషయాన్ని మనం చూస్తున్న విషయమే.ఈ సమస్యలన్నింటిని అధిగమించేందుకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా అత్యంత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన దాన్యం ఆరబెట్టే కొత్త యంత్రాలను కొనుగోలు చేస్తున్నది.ఇందులో భాగంగా నల్గొండ



జిల్లా యంత్రాంగం 2 మొబైల్ గ్రైన్ డ్రయర్లను ఒక్కోటి 14 లక్షల 40 వేల రూపాయల వ్యయంతో కొనుగోలు చేయడం జరిగింది. తాత్కాలికంగా వీటిని ఒకటి తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో మరొకటి మిర్యాలగూడ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తిప్పర్తి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సంచార గ్రైన్ డ్రయర్ యంత్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు.ఈ సందర్భంగా ధాన్యం తేమను ఆరబెట్టే యంత్రం పనితీరు, ప్రయోజనాలు ,ఇబ్బందులు అన్ని విషయాలను అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వెంటనే యంత్రం సరఫరా చేసిన ప్రతినిధులను పిలిపించి యంత్రం




పని తీరును పరిశీలించి వచ్చే సీజన్ లో రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేసిన ఈ ధాన్యం తేమ ఆరబెట్టే యంత్రం తేమ శాతం ఎక్కువగా ఉన్న సమయంలో 17 శాతానికి తగ్గించే అవకాశం ఉంది.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ ,మార్కెటింగ్ సెక్రెటరీ శ్రీధర రాజు,తిప్పర్తి తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఆడపడుచులకు అండగా కల్యాణ లక్ష్మి

**- పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోంది**

**-ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

నార్సింగి జూన్ 27 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రైతు వేదికలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు తహశీల్దార్ పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.మండల పరిధి గ్రామాలైన శంకాపూర్ 04,జప్తి శివనూరు 04 శేరిపల్లి 02 లకు చెందిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



రోహిత్ రావు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు.కాంగ్రెస్ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతోందని అన్నారు.మెదక్ నియోజకవర్గ మండలాలైన నార్సింగి,శంకరంపేట్ లకు అభివృద్ధి పదం లో నడుపుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్, ఐకేపీ ఏపీఎం అశోక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్, టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి,టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, రుక్కుద్దీన్,చందూ యాదవ్,జహీర్,భరత్,లక్ష్మీ నరసింహులు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి...







శివ్వంపేట/తెలంగాణ పత్రిక 27 శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ%శీ% మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని,నేటి యువత రేపటి భావి భారత పౌరులని వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని దీనిని గుర్తించి,దీని వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని, డ్రగ్స్ తో పాటు చెడు అలవాట్లను సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాటుల వల్ల ఆలోచన శక్తి నశిస్తాయని, విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ చాలా కీలకమని ఎట్టి పరిస్థితిలోను వాటిని కోల్పోద్దని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు విభాగ అధిపతి డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యువత మధక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు ఇవ్వలేదు కనుకనే ఇప్పుడు కష్టంగా మారింది..

**- ములుగు నియోజకవర్గంలో 6 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినం..**

**- ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ విడుదల వారీగా సంక్షేమ పథకాలు అందిస్తాం..**

**- సొంతింటి పేదోని కలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం**

**- ధనసరి అనసూయ సీతక్క**

మంగపేట జూన్ 27 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ దానసరి అనసూయ సీతక్క అదేవిధంగా అక్కినేపల్లి మల్లారం ఎస్టీ కాలనీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు కేశవపురం గ్రామానికి 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు 2.42 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి అదే గ్రామం లో వివేక ఎఫ్ పి ఓ వికాస్ అగ్రి



ఫౌండేషన్ నరేష్ నాసిరెడ్డి సంబశివారెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమం హాజరై పంపిణీ చేసిన మంత్రి సీతక్క ఈ కార్యక్రమం.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ టీ యస్ దివాకర, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, లతో పాటుగా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## వేములవాడ రాజన్న ఆలయంలో ఆషాఢ మాసంలో సాధారణ భక్తుల రద్దీ



వేములవాడ, జూన్,27, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం,లో ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా సాధారణ సంఖ్యలో భక్తుల రద్దీ కనిపించింది. సాధారణ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకుని రాజన్న అందరినీ చల్లగా చూడు అని వేడుకున్నారు.

# ఇల్లందు సి ఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలి

**- కురిమెళ్ళ శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు**



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 27 జూన్( తెలంగాణ పత్రిక)భర్త చేతిలో మోసపోయిన ఒక ఆడబిడ్డ కు న్యాయం చేయాలని భావించి, తన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భర్త బంధువులను కౌన్సిలింగ్ కు పిలిస్తే కౌన్సిలింగ్ కు వచ్చిన వారిపట్ల దురుసుగా ప్రవర్తించారని ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ చిన్న ఆరోపణలు లేకుండా నిజాయితీ గల ఇల్లందు సీఐ ని సస్పెండ్ చేయడం చాలా దారుణం అని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ స్పష్టం చేశారు.న్యాయం కోసం ఆశ్రయించే మహిళల పట్ల పోలీసు ఉన్నతాధికారులకు మోసపోయిన మహిళకు న్యాయం చేయకపోగా ఒక మోసగాడిని సపోర్ట్ చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు. భద్రాద్రి జిల్లాలో కేసుల విషయంలో మహిళాల విషయంలో ఎక్కడ పొరపాటు చేసిన దాఖలాలు లేవని, ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ గల వ్యక్తి అని,ఆయన మీద ఉన్న సస్పెన్షన్ ఎంత మాత్రం సరి కాదని కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ అధికారులపై ఒత్తిడిని తీసుకొచ్చి సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తూ వెంటనే సస్పెన్స్ ఎత్తివేయాలి అని డిమాండ్ చేశారు

# మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన 5కే రన్ విజయవంతం

**- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- మాదక ద్రవ్యాలు జీవితాన్ని, భవిష్యత్తు ను నాశనం చేస్తాయి**

**- జీవితం నలుగురికి ఉపయోగ పడేలా జీవించాలి**

**- ప్రతీ రోజు ఒక గంట వ్యాయామం, మంచి సన్మార్గంలో పయనించేల చేస్తుంది**

**- జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించిన 5%ఖ% రన్**

**- విజేతలకు 15 మందికి సైకిల్లు, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందజేత**

**- ఉస్తాహంగా పాల్గొన్న ఎంఎల్ఎ లు ,జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎఫ్ఒ**

**- పట్టణం లోని ప్రధాన కూడళ్ల గుండా కొనసాగిన పరుగు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆదిలాబాద్ ఆర్సీ- జూన్ 27:-జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ నేతృత్వంలో ఈరోజు ఉదయం 7 గంటలకు స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 4000 యువత విద్యార్థులతో భారీ ఎత్తున 5కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలంగాణ పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారు పాల్గొని 5కే రన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎం ఎల్ ఎ లు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రి గారు మాట్లాడుతూ జీవితం విలువైనది చిన్నది దానిని నలుగురికి ఉపయోగ పడేలా జీవించాలి అని తెలిపారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అభివృద్ధి చెందేలా ఎదగ వచ్చని తెలియజేశారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. మొదటగా నో డ్రగ్స్ అనే నినాదంతో ఏర్పాటు చేసిన బోర్డుపై సంతకం చేసి తన వంతు పాత్ర పోషించడం జరుగుతుందని తెలిపారు. 5కే రన్ ను మంత్రి ప్రజా ప్రతినిధులు మరియు ఉన్న జిల్లా అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. తదుపరి స్వయంగా 5కే రన్ ను పూర్తి చేసి విజేతలుగా నిలిచిన మొదటి 15 మంది విద్యార్థులకు సైకిలను బహుమతులుగా అందజేశారు. పట్టణంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వద్ద మొదలైన ఈ పరుగు కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక చౌక్ ,నేతాజీ చౌక్, మీదుగా అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేకంగా కేటాయించిన టోకెన్లు గ్రహించి తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ముగిసింది. విజేతలుగా నిలిచిన పదిమంది పురుషులకు, ఐదుగురు మహిళలకు అతిథులు అందరూ కలిసి సైకిల్ బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను సైతం అందజేశారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదిగ ద్రవ్యాలు జీవితాన్ని కుటుంబాన్ని నాశనం చేస్తాయని వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని తెలియజేశారు. జిల్లాలో గంజాయిని నిర్మూలించేందుకు జిల్లా పోలీసు వ్యవస్థ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. గంజాయి




సేవించడం పండించడం చట్ట వ్యతిరేకం ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాలని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేకంగా డి అడిక్షన్ సెంటర్ల ద్వారా బాగు చేయవచ్చని తెలిపారు. రిమ్స్ నందు మరియు డవ్ సెంటర్ వద్ద మత్తు పదార్థాలకు బానిసైన వారి కి ప్రత్యేక వైద్యం అందజేయబడుతుందని తెలిపారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు పట్టణ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొంతంపల్లి నుండి కరీంకుంట వరకు రోడ్డు నిర్మాణం



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 27 శివ్వంపేట మండలం కొంతంపల్లి నుండి కరీంకుంట వరకు రైతులు సొంతగా రెండు కిలోమీటర్ల మట్టి రోడ్డు వేసుకోవడం జరిగింది ఈ నక్ష రోడ్డుకు సహకరించిన తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామతాజా మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు రైతులు గ్రామ ప్రజలు తెలిపారు

# ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం

కామారెడ్డి, జూన్ 27,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కాంగ్రెస్ విధించిన ఎమెర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయానికి - 50 సంవత్సరాలుకార్యక్రమంలో భాగంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆక్రందనల దృశ్యమాలిక ఎగ్జిబీషన్ నిర్వహించి అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం అని, ప్రజాస్వామ్య పునాదులను కదిలించడానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతగా వ్యవహరించిన తీరు అత్యంత దౌర్భాగ్యం అని అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నియంతృత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ జోహార్లు అని అన్నారు. దేశంలో ఇందిరాగాంధీ నియంత పాలనలో విధించిన ఎమర్జెన్సీకి యాభై సంవత్సరాలు పూర్తి అయ్యాయనీ అన్నారు. అతిథిగా విచ్చేసిన బీజేపీ గిరిజన మోర్ఛ రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ జూన్ 15, 1975 ప్రజాస్వామ్యానికి పాతరేసి, నియంతృత్వం రాజ్యమేలిన రోజు దేశమంతా అధికార దాహమనే చీకటితో నిండిన రోజు స్వాతంత్ర్యాన్ని కాలరాసి, రాక్షసత్వం రాజ్యమేలిన రోజు వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధించిన "ఎమర్జెన్సీ" భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన దుర్దినం అని, ఎమర్జెన్సీ ఎత్తివేయుటకు పాటుపడి, రాజ్యాంగ విలువలను కాపాడుటకు జైళ్లలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడదాం అని పిలుపునిచ్చారు. అనంతరం ఎమర్జెన్సీ కాలంలో ఉద్యమంలో పాల్గొన్న రంజిత్ మోహన్, రాజిరెడ్డి గార్లను సన్మానించడం జరిగింది.

# ప్రజా పాలనలో సంక్షేమానికి పెద్దపీట..!







**- హుస్నాబాద్ లో మంత్రులకు అడుగడుగున జననీరాజనం..!!**

**- 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం.**

**- హుస్నాబాద్ నుండి కొత్తపల్లి హైవేకు నాలుగు వరుసల రహదారి కి శంకుస్థాపన**

**- వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు తుమ్మల, దామోదర, కోమటిరెడ్డి, పొన్నం**

హుస్నాబాద్, జూన్ 27 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు .హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నమైన 50 సీట్లతో కూడిన మెడికల్ పిజి సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి



పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన ర్యాలీ హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది అనంతరం హుస్నాబాద్ లో 82 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాలకు మంత్రులు శంకుస్థాపన చేశారు అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల నూతన శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్, ఐ సి యు , ఓపి బ్లాక్, వార్డు ఫార్మసీ ల్యాబ్, ప్రసూతి విభాగాలను ప్రారంభించారు 77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరసల రహదారిని నాలుగు వరసల రహదారిగా అభివృద్ధి పరచుటకు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సిమలు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రుల సహకారంతో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండే ప్రారంభం అవుతున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మంత్రి పొన్నం హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం పై ప్రశంసలు**

హుస్నాబాద్, జూన్ 27 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం మంత్రుల పర్యటనలో భాగంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్నిమంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. 77 కోట్లతో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు పేస్ 2 కింద రెండు రోజుల్లో పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారికి వారం రోజుల్లో మంజూరు



అవుతుందని దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని తెలిపారు. తొమ్మిది రోజుల్లో 9 వందల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయంగా అందించామని గుర్తు చేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగునీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు .ఇక్కడ ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేమంతా అండగా ఉంటామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ హైమావతి ,అడిషనల్ క్యారెక్టర్ గరీమ అగర్వాల్ ఎ సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రీల్స్ పిచ్చితో..!! 13 వ అంతస్తు నుంచి పడి యువతి మృతి...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్27 తెలంగాణ పత్రిక : ప్రస్తుత సమాజంలో రీల్స్ ట్రెండ్ నడుస్తోంది. ఈ రీల్స్ పిచ్చిలో పడి యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఓ యువతి రీల్స్ చేసేందుకు వెళ్లి బిల్డింగ్ పైనుంచి పడి మృతి చెందింది. ఈ ఘటన కర్ణాటకలో జరిగింది. బెంగళూరులోని అగ్రహారాలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో కొందరు పార్టీ చేసుకుంటున్నారు. పార్టీ మధ్యలో యువతి రీల్స్ కోసం టెర్రస్ పైకి వెళ్లింది. అక్కడ వీడియో తీసుకుంటూ కాలుజారి 13వ అంతస్తు నుంచి పడి ప్రాణాలు కోల్పోయింది..రేయ్ రేయ్ ఏంట్రా నీ వెర్రి చేష్టలు..!రైల్వే ట్రాక్ పై.. నీకోసం మీ తల్లిదండ్రులు ఎదురు చూస్తూ ఉంటారు రా..ఒక్క క్షణం ఆలోచించావా రా.. రీల్స్ కోసం ఈ సాహసం ఏదో మీ కెరీర్ మీద చూపిస్తే బగుండు,బాగుపడేవాడివి. అని సోషల్ మీడియాలో పోస్టుల మీద పోస్టుల్ తో వైరల్ అవుతున్న వీడినీ చూడండి ఫ్రెండ్స్. రీల్ కోసం ఓ యువకుడు ట్రైన్ వస్తుండగా రైల్వే ట్రాక్‌పై పడుకున్నాడు. ఇంతలో అతడి పైనుంచి రైలు వెళ్ళింది. అదృష్టవశాత్తూ అతడికి ఏమీ కాలేదు. ఒక వేళ రైలు కొద్దిగా రాసుకున్నా అతడి ప్రాణాలు పోయేవి. రీల్ తీయాలనే కోరికతో ఆ యువకుడు తన ప్రాణాలను పణంగా పెట్టాడు. రైల్వే ట్రాక్ పై చేసిన ఈ ఘోరమైన రీల్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం...





# 6 కేజీల కణితి తొలగింపు...



బోథ్, జూన్ 27,తెలంగాణ పత్రిక బోథ్ పట్టణానికి చెందిన మహిళ గత కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతుండగా పరీక్షలు చేసిన వైద్యులు కడుపులో పెద్ద కణితి ఉన్నట్లుగా గుర్తించారు. శుక్రవారం ఉదయం బోథ్ ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్ రవీంద్ర ప్రసాద్,డాక్టర్ జక్కుల శ్రీకాంత్,డాక్టర్ వెంకటేష్ వైద్యుల బృందం ఆపరేషన్ చేసి కడుపు నుండి 6 కేజీల కణితిని తొలగించడం జరిగింది. మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఆపరేషన్ విజయవంతంగా చేసినందుకు పేషంట్ యొక్క కుటుంబ సభ్యులు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్



వేములవాడ, జూన్,27, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, పట్టణ పరిదిలో అర్హులైన 76 మంది లబ్ధదారులకు కళ్యాణ లక్ష్మి , షాది ముబారాక్ ,18 లక్షల 80 వేల విలువ గల 54 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# సీఐటీయు జిల్లా మహా సభలు వాయిదా



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూన్ 27:పెబ్బేరు పట్టణంలో ఈ నెల 29, 30న జరగనున్న సీఐటీయు వనపర్తి జిల్లా మహాసభలను దేశవ్యాప్త సమ్మెనేపథ్యంలో వాయిదా వేసినట్లు సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. జులై 14, 15 తేదీల్లో నిర్వహించనున్నామని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో సీఐటీయు అనుబంధంగా పనిచేస్తున్న కార్మికులు ప్రతి ఒక్కరు జిల్లా మహా సభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 8 గంటల పని గంటలను రద్దు చేయాలని చూస్తోందని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చి పని గంటలను పెంచాలని ప్రయత్నం చేస్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా జులై 9న జరగనున్న సమ్మెను అన్ని కార్మిక సంఘాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయడమే ప్రధాన ఎజెండాగా మహాసభలు జరుగుతాయని, భశిష్యత్తులో సంఘం తరఫున చేయాల్సిన ఉద్యమాలు, కార్యాచరణ గురించి సభలలో చర్చించడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ పాలిత ప్రాంతాల్లో కార్మికులకు అన్యాయం జరుగుతోందని, చాలా చోట్ల కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను మరింత పేదరికంలోకి నెట్టుతున్నయన్నారు. ఎందరో కార్మికులు చట్టాల గురించి, హక్కుల గురించి ప్రాణ త్యాగాలు చేసి, పోరాడి సాధించుకుంటే వాటన్నింటినీ కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తుందన్నారు. వాటన్నింటిపై గొంతెత్తి పోరాడి సాధించడమే జులై 9న నిర్వహించే సమ్మె ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు, నాయకులు జి.బాలయ్య, ఆర్.ఎన్. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా విజయోత్సవ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు

### - రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ లక్ష్యం : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల జూన్ 27.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు భరోసా విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని తెలిపారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో 9000 వేయిల కోట్ల రూపాయలు రైతు భరోసా క్రింద రైతులకి పెట్టుబడి సహాయం అందించిందని అందులో భాగంగానే కొడిమ్యాల మండలంలో సుమారు 12 వేయిల మంది రైతులకు సుమారు 13 కోట్ల రూపాయల మొత్తం రైతుల అకౌంట్లో జమ చెయ్యడం జరిగిందని తెలిపారు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల లోపు చేశాం అని తెలిపారు అంతేకకా రైతులకు సబ్సిడీ ద్వారా పనిముట్ల పంపిణి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం ప్రభుత్వం దేశం లోనే తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు నారాయణ గౌడ్ పి సి సి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్లు రాజనర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కడారి మల్లేశం,మ్యాకల మల్లేశం, పిడుగు ప్రభాకర్ రెడ్డి రాఘవ రెడ్డి,భూషణ్ రెడ్డి,ముత్యం శంకర్,ప్రసాద్, చంద్రమోహన్ రెడ్డి,జామల్పూరి రాజేశ్వరి రాజేందర్,కమలాకర్ రెడ్డి,కొండూరి రాజేష్,నర్సయ్య,అబ్బిడి లక్ష్మారెడ్డ, జితేందర్, అజయ్ గౌడ్,తిరుపతి రెడ్డి,గోల్కొండ రాజ, ముత్యం రెడ్డి, అజయ్ రెడ్డి, రాజమల్లు, మ్యాక రమేష్, అయిలయ్య, వినోద్ రెడ్డి, సాయి,సిరి,శేకర్ రెడ్డి, గాజుల శంకర్, అంజయ్య, బొక్కెన కిషన్, గణేష్,నగేష్,శ్రవణ్,జలంధర్, విక్రమ్, శ్రీకాంత్, నాగార్జున్, తిరుపతి, విజయ్,రంజిత్,వంశీ.తదితరులు పాల్గొన్నారు.

# అర్హులయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



### - దేవులపల్లి యాదగిరి, టీపీసీసీ కార్యదర్శి.

నంగునూరు, జూన్ 27 (తెలంగాణ పత్రిక) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కల నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. నంగునూరు మండలంలో అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని ఒక్కొక్కటి నెరవేరుస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఏం చేయాలో తోచక కాంగ్రెస్ పార్టీ మీద, కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తే చూసి ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పెట శంకర్, అనరాజు నాగరాజు, తుపాకుల శ్రీనివాస్, చెలికాని యాదగిరి, దేవులపల్లి రాజు, సాదుల పవన్, బాలయ్య, దేవులపల్లి ప్రసాద్, పాపిగారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమికోన్నత పాఠశాలలో నోట్ పుస్తకాల వితరణ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జూన్ 27: పెబ్బేరు మండలం ప్రాథమికోన్నత పాఠశాల బునియాదిపూర్ లో గ్రామ యువ నాయకులు మల్లేష్ యాదవ్, విద్యార్థులకు పలుకలు, విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ వితరణ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పలకలు నోటి పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు కుమారుని పుట్టినరోజు సందర్భంగా వితరణ చేయదలసి ఇప్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ శేషు, ఉపాధ్యాయులు దయానంద, గ్రామ మాజీ సర్పంచులు నరేందర్, వెంకటేష్ సాగర్, గ్రామ సీనియర్ నాయకులు వనం తిరుపతయ్య యాదవ్, నాగన్న యాదవ్, యువ నాయకులు మేకల రాములు, గుడిసె మహేష్, శ్యామ్ సుందర్, శ్రీకాంత్, సాయి సాగర్, ఫిరోజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తొలి ఆషాడమాస బోనాలు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 27) తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఆషాడ తొలి బోనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీటీసీలు అదేవిధంగా జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి వారితోపాటు ఖమ్మం జిల్లా నుంచి శ్రీ మొల్లమాంబ కుమ్మరి సంఘం గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్ , జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు , జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్ , జిల్లా కోశాధికారి చలిగంటి భిక్షమయ్య , రూరల్ మండల్ సెక్రెటరీ కొలిచలం వెంకటరమణ స్టేట్ కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .ఇలా జిల్లాల నుంచి తరలిరాటంతో స్టేట్ కమిటీ వారు అభినందించడం జరిగినది జై కుమ్మర జై జై కుమ్మర కుమర్ల ఐక్యత వర్ధిల్లాలి.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...





మల్యాల 27 జూన్ (తెలంగాణ పత్రిక) మండలంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం 66 మంది లబ్ధిదారులకు రూ" 66,07,656/- ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు, పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వసంత, ఎంపీడీవో స్వాతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి,వెల్మ లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్, ముత్యాల రామలింగారెడ్డి తోట్ల చంద్రశేఖర్, కంచర్లలక్ష్మణాచారి, నేరెళ్ల సతీష్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి నక్క అనిల్, కనకట్ల జలంధర్, తాళ్ల హరినాథ్, వీరబత్తిని పృథ్వీరాజ్, దూడం రామాంజనేయులు, కటకం వినయ్, మ్యాక సాయి, కోరేపు వెంకటేష్, కంటే అరుణ్, చిరుత మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ ని కలిసిన టిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జూన్ 27(తెలంగాణ పత్రిక):- మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్ నియమితులైన చంద్ర ప్రకాష్ రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం కమిషనర్ ను నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి విష్ణు చారి, మాజీ కో ఆప్షన్ నవీన్ రెడ్డి , మండల ఈశ్వరయ్య, బి సి సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, నర్సింగ్ గౌడ్, సందీప్ గౌడ్, నడికొప్పు నాగరాజు,ప్రతాప్, రాజ్ కుమార్, మల్లేష్, , ప్రభాకర్, చంద్రశేఖర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జతారకం జయంతి




వాంకిడి జూన్ 27 (తెలంగాణ పత్రిక)మలివిడత దళిత ఉద్యమ నాయకుడు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు బొజ్జతారకం 86వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మలివిడత దళిత ఉద్యమాన్ని దళిత ఉద్యమాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నడిపిన నీలి ఉద్యమ వీరుడు దళిత ఉద్యమకర్త బొజ్జ తారకమని భారతీయ బౌద్ధమహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కార్ అన్నారు. అప్పటి ఉమ్మడి రాజకుమారి రాష్ట్రంలో దళిత సమస్యల కోసం అలుపెరగనిరుగని పోరాటం చేసిన పోరాటయోధుడని ఆయన పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా లోని కొండికుప్ప గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన బొజ్జతారకం అంచె ,అంచెలుగా ఎదుగుతూ హైకోర్టు లాయర్ గా, ఉమ్మడి రాష్ట్రంలో దళిత ఉద్యమ నాయకుడిగా, ఆర్. పి. ఐ పార్టీ జాతీయ అధ్యక్షులుగా కొనసాగారని ఆయన అన్నారు. బొజ్జ తారకం ఒక రచయితగా ఉమ్మడి రాష్ట్రాలకు సుపరిచితుడని, రాష్ట్రంలో జరిగిన దళితుల ఊచకోత చుండూరు, కారంచేడు ఘటనలో ముందుండి దళితులకు న్యాయం జరిగే విధంగా పోరాటం సాగించారని ఈ రెండు ఘటనల ద్వారా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చే విధంగా కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమహా సభ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ,ప్రధాన కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు (దొండుజి),ఎస్ఎస్సి ఇంచార్జ్ దుర్గం సందీప్, బౌద్ధ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్,అంబేద్కర్ సంఘం నాయకులు రోషన్, ప్రతాప్, దుర్గం దీపక్దుర్గం మనోజ్, అన్నారావుమారుతి, సురేందర్ ,రమేష్, మనోజ్ ,నూతన్ , వివేక్, కమలాకర్,స్వాగత్,తదితరులు పాల్గొన్నారు.